నేటి దినపత్రిక
# సూర్య
ఆదివారం
18 ఫిబ్రవరి
2024
పేజీలు 8
పల్నాడు జిల్లా

## పల్నాడులో..
# మైనింగ్ రచ్చ

**వీరప్పన్ తరహాలో గ్రావెల్ తరలింపు చేస్తున్నారు-యరపతినేని శ్రీనివాసరావు**

- కాసు ధన దాహానికి... మాడుగుల బలి
- మాడుగుల విలువైన గ్రావెల్ ని విదేశాలకి తరలింపు..
- అంతర్జాతీయ స్మగ్లలగా వైసీపీ నేతలు..
- గురజాల మాజీ శాసనసభ్యులు యరపతినేని..



**మైనింగ్ డాన్ ఎవరో ప్రజలకు తెలుసు...**

- 28 లోనే లీజులు ఉన్నాయి. లీజులు లేవని అబద్ధం చెబితే ఎలా..?
- 2014 నుంచి 2019 వరకు వేల కొట్లు దోచుకున్న యరపతినేని
- అడ్డదిడ్డంగా దోచుకున్న నీకు పర్మిషన్లు ఎలా తెలుస్తాయి.
- యరపతినేని కౌంటర్ ఇచ్చిన ఎమ్మెల్యే కాసు

3 లో



## సోషల్ మీడియా వేదికగా
# ప్రతిపక్షాల విమర్శలకు కౌంటర్లు



- గ్రామ కన్వీనర్లను రంగంలోకి దించాలని వైసీపీ ఆదేశం
- మౌత్ బౌన్సర్లుకు అధిక ప్రాధాన్యత నివ్వాలని సూచన
- గ్రామ స్థాయి నుంచే యాక్షన్ ప్లాన్ రడీ చేయాలని ఆదేశం
- ప్రతిపక్షాల విమర్శలకు నేరుగా రంగంలోకి దిగిన సిఎం
- అనుబంధ విభాగాలను సిద్ధం చేయాలని ఆదేశం

నేటి దిన పత్రిక సూర్య బ్యూరో, పల్నాడు జిల్లా

రాజకీయం మారుతోంది. వ్యూహ, ప్రతివ్యూహాలు.. కౌంటర్ ప్రతి కౌంటర్లతో నాయకులు రాజకీయాన్ని హీట్ పుట్టిస్తున్నాయి. సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతున్న కొలది రాజకీయ పార్టీలలో స్పీడు పెరుగుతోంది. ఈ విషయంలో అధికార, విపక్ష పార్టీలు దూకుడు మీద ఉన్నాయి. అధికారమే ఆలంబన సాగుతోన్న ఈ కురుక్షేత్ర సంగ్రామంలో ఎవరు అడ్వాన్సుగా ఉంటే వారిదే విజయం అన్న భావనతో ప్రధాన పార్టీలు ఉన్నాయి. ఈ క్రమంలో సంక్షేమ పథకాలను విమర్శిస్తున్న విపక్షాలకు ధీటుగా బదులివ్వాలని సాక్షాత్తు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి మౌఖిక ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది. పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు, అనుబంద సంఘాలు, విభాగాలు రంగంలోకి దిగాయి. సారవ&త్రిక ఎన్నికలు

మిగతా 3వ పేజీలో

# ఉద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో ర్యాలీ, నిరసన






**పిడుగురాళ్ల టౌన్, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల ఐక్య కార్యచరణ సమితి,ఏపీ జెఏసి పిలుపు మేరకు పట్టణంలో ఉద్యోగులు,ఉపాధ్యాయులు,పెన్షనర్లతో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి ర్యాలీ ప్రారంభించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు మాట్లాడుతూ ఉద్యోగులకు రావలసిన పెండింగ్ డిఏ,పిఆర్సి బకాయిలు,పెండింగ్ జిపిఎఫ్, ఏపీజీఎల్ఐ లోన్లు వెంటనే మంజూరు చేయాలని,తక్షణమే ఐఆర్ 30% ప్రకటించాలని, కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు వేతనాలు పెంచాలని, పెన్షనర్లకు అడిషనల్ క్వాంటం పాత పద్ధతిలోనే కొనసాగించాలని తదితర పెండింగ్ డిమాండ్లకు ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ దామెర్ల పట్టాభి,యుటిఎఫ్ జిల్లా నాయకులు గుబ్బ విజయ సారధి, ఎస్టియు జిల్లా అదనపు కార్యదర్శి రామలింగయ్య, ఏపీఎన్జీవో తాలూకా సెక్రెటరీ అప్పారావు, కోశాధికారి మన్నవ సాగర్ బాబు, పెన్షనర్ల జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ కొత్త వెంకటరావు, పెన్షనర్ల తాలూక అధ్యక్షులు శేషగిరిరావు, యుటిఎఫ్ మండల అధ్యక్షులు ఎం సాంబశివరావు, గోను ప్రసాద్, కారసాల విజయబాబు, వర్ల రామ గురవమ్మ, భారతి ఎస్టీయూ సెక్రెటరీ శ్రీనివాసరావు, సత్యనారాయణ రాజు, సాయిబాబా ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఎడెక్స్ సంస్థతో ఒప్పందాన్ని రద్దు చేయాలి : ఎస్ఎఫ్ఐ



**పిడుగురాళ్ల రూరల్, మేజర్ న్యూస్ :** ఎడెక్స్ సంస్థతో ఉన్నత విద్యలో ఆన్లైన్ కోర్సుల ఒప్పందాన్ని రద్దు చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) పల్నాడు కమిటీ డిమాండ్ చేసింది. పల్నాడు జిల్లా కార్యదర్శి కోట సాయికుమార్ మాట్లాడుతూ అంతర్జాతీయ ప్రమాణాల ముసుగులో ప్రభుత్వ విద్యారంగంలో ప్రయివేటు సంస్థల జోక్యం,ఆన్లైన్ కోర్సుల విధానం తీసుకురావడం ప్రభుత్వ విద్యా రంగానికి నష్టం వాటిల్లుతుందన్నారు.ఇప్పటికే జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత డిగ్రీ చేరే విద్యార్థుల సంఖ్య లక్ష మందికి పడిపోయిందని, నాలుగేళ్ల డిగ్రీతో డ్రాపౌట్స్ పెంచుతుందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో డిగ్రీ కళాశాలల ఏర్పాటు చేసి, అధ్యాపకులను నియమించి డిగ్రీ విద్యను వాటి ప్రమాణాలు పెంచేందుకు కృషి చేయాలి కానీ ఆన్లైన్ కోర్సుల పేరుతో ఎడెక్స్ సంస్థతో ఒప్పందం మరింత ఆందోళన కలిగిస్తుందని వాపోయారు. టెక్నాలజీ ఎప్పటికీ టీచర్ కి ప్రత్యామ్నాయం కాదని యునెస్కో విడుదల నివేదికలో వెల్లడించిందన్నారు. కోవిడ్ సమయంలోనే ఆన్లైన్ కోర్సులు వల్ల విద్యార్థికి చదువు దూరమైందని ఆందోళన చెందుతున్న నేపథ్యంలో ప్రస్తుతం ఆన్లైన్ కోర్సులు తీసుకురావడం ఏమిటని ప్రశ్నించారు.ఇది పూర్తిగా ప్రభుత్వ విద్యను నీరుగార్చి, ప్రైవేటు సంస్థలు ప్రోత్సహించి భవిష్యత్తులో పూర్తిగా విద్యను ఆన్లైన్ విధానంలో తీసుకుని వచ్చేందుకేనని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే వందల కోట్లు ముట్టచెప్పిన బైజూస్ ఒప్పందం వలన విద్యార్థులకు కొత్తగా ఒరిగిందేమీ లేదన్నారు.ఇదే మాదిరిగా ఎడెక్స్ కంపెనీకి కోట్ల రూపాయలు కట్టపెట్టేందుకే ఈ ఒప్పందం చేసారని, ఇది అంతర్జాతీయ ప్రమాణాల అందిస్తున్నామనే ముసుగులో జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఇది కేవలం ఎన్నికల్లో లబ్ది కోసమేనన్నారు.వెంటనే విద్యార్థులకు నష్టం వాటిల్లేటువంటి ఈ ఒప్పందాన్ని రద్దు చేయాలని ఆన్లైన్ కోర్సుల విధానం ఆలోచన విరమించుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ డిమాండ్ చేస్తుంది.లేని పక్షంలో ఆందోళనకు సిద్ధంమవుతామని హెచ్చరించారు.

## ప్రైవేటు స్కూళ్లల్లో ఉచిత ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**నరసరావుపేట మేజర్ న్యూస్ :** ఈనెల 23 నుంచి మార్చి 14వ తేదీ లోపు 2024-25 విద్యా సంవత్సరానికి గాను ప్రైవేట్ స్కూళ్లలో ఉచిత ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. అనాథలు, హెచ్ఐవి బాధితులు, ఎస్సీ, ఎస్టీ, బిసి, ఓసి, మైనారిటీలకు ఇది వర్తిస్తుంది. విద్యాహక్కు చట్టం కింద ప్రతి స్కూల్లో ఉన్న విద్యార్థుల మొత్తంలో నుంచి వీరికి 25 శాతం సీట్లు కేటాయించారు. అంటే ఒక స్కూల్లో 1,000 మంది విద్యార్థులు ఉంటే 250 మంది విద్యార్థులకు ఆ స్కూలు యజమాన్యం ఎటువంటి ఫీజు లేకుండా ఉచితంగా విద్యను అందించాలి. ఒకటో తరగతిలో ప్రవేశానికి ఈ నెల 23 నుంచి మార్చి 14లోగా అప్లై చేసుకోవాలి. http: //cse.ap.gov.inలో దరఖాస్తు చేసుకోవచ్చు. సందేహాలకు 180042 58599 టోల్ ఫ్రీ నంబరును సంప్రదించవచ్చు.

## యూత్ కాంగ్రెస్ నాయకులపై దాడి అమానుషం: రామచంద్రారెడ్డి




**మాచర్ల టౌన్, మేజర్ న్యూస్:** మంత్రి అంబటి రాంబాబుకు వినతిపత్రం ఇచ్చేందుకు వెళ్ళిన కాంగ్రెస్ పార్టీ యువజన, విద్యార్థి సంఘాల నాయకులపై పోలీసుల సమక్షంలో వైసిపి వారు దాడి చేయటం అమానుషమని కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి డాక్టరు యరమల రామచంద్రారెడ్డి అన్నారు. శనివారం ఆయన తన కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆదేశాలతో దగా డిఎస్సిని రద్దు చేసి మెగా డిఎస్ సిని ప్రకటించాలని కోరుతూ మంత్రి అంబటి రాంబాబుకు సత్తెనపల్లిలో వినతిపత్రం ఇచ్చేందుకు వెళ్ళిన యూత్ నాయకులు రామారావు, విద్యార్థి నాయకులపై పోలీసుల సమక్షంలో వైసిపి గుండాలు దాడి చేయటం హేయమైన చర్య అని దాడిని ఖండించారు. దాడికి పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేయాలని, మంత్రి అంబటి బహిరంగంగా క్షమాపణలు చెప్పాలన్నారు. సమావేశంలో పట్టణ అధ్యక్షులు షేక్ బాబు తదితరులు ఉన్నారు.

# నమస్తే యాప్‌లో పేర్లు నమోదు చేసుకోవాలి

### మున్సిపల్ కమిషనర్ గోవిందరావు



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** నమస్తే యాప్ లో కార్మికులు పేర్లు నమోదు చేసుకోవాలని స్థానిక మున్సిపల్ కమిషనర్ గోవిందరావు కోరారు. నమస్తే కార్యక్రమములో భాగముగా శనివారం మునిసిపల్ కార్యాలయములో సివరేజ్ డ్రైనేజెస్ మరియు డి స్లడ్జింగ్ ఆపరేషన్ మీషన్ ద్వారా సెప్టిక్ ట్యాంకులు క్లీనింగ్ పనిచేయు స్త్రీ మరియు పురుష కార్మికులకు ప్రొఫైలింగ్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమము లో హాజరు అయిన కార్మికులకు నమస్తే యాప్ నందు రిజిస్టర్ చేశారు. ఈ సందర్భముగా మునిసిపల్ కమీషనర్ మాట్లాడుతూ సివరేజ్ డ్రైనేజెస్ మరియు డి స్లడ్జింగ్ ఆపరేషన్ మీషన్ ద్వారా సెప్టిక్ ట్యాంకులు క్లీనింగ్ లో పనిచేయు స్త్రీ మరియు పురుషులు తప్పని సరిగా నమస్తే యాప్ నందు రిజిస్టర్ చేయించుకో వాలన్నారు. దీనిద్వారా ప్రమాదవశాత్తు మరణము సంభవించిన యెడల సుమారుగా రూ.30లక్షల వరకు భీమ వర్తిస్తుందన్నారు. అలాగే వారికి అవసరమైన పిపిటి కిట్స్, ఇతర సదుపాయాలు ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. ఈ అవకాశాన్నీ సివరేజ్ డ్రైనేజెస్ మరియు డి స్లడ్జింగ్ ఆపరేషన్ మీషన్ ద్వారా సెప్టిక్ ట్యాంకులు క్లీనింగ్ పనిచేయు వారంతా ఉపయోగించు కోవాలని కమిషనర్ కోరారు. ఈ కార్యక్రమములో కమీషనర్ తో పాటు శానిటరి ఇన్స్పెక్టర్స్ షేక్.ఇస్మాయిల్, ఎ.శ్రీనివాసరావు మరియు వార్డు శానిటరి సెక్రటరిలు పాల్గొన్నారు.

# వాటర్ ప్లాంట్ ప్రారంభోత్సవం



**బొల్లపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని సరికుంట పాలెం గ్రామం నందు బాలవికాస్ వారి సహకారంతో మినరల్ వాటర్ ప్లాంట్ను శనివారం ప్రారంభించారు. గంటకు 1000 లీటర్ల సామర్థ్యం గల మినరల్ వాటర్ ప్లాంట్ నూతన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు పాల్గొని ప్లాంట్ ను ప్రారంభించి, అనంతరం కార్యక్రమం ను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో వాటర్ ప్లాంట్లను ఏర్పాటు చేసి తాగునీటి సమస్యను పరిష్కరించడానికి మా ప్రభుత్వం ఎంతో కృషిచేస్తున్నాను. ఈ కార్యక్రమంలోనియోజకవర్గ స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రిపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తాం..

### తెలుగుదేశం పార్టీ నాయకులు వెల్లడి



**సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబుపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలుగుదేశం పార్టీ నాయకులు శనివారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. మంత్రి అంబటి రాంబాబు తన పెద్ద అల్లుడు ద్వారా పంచాయితీ సెక్రటరీ ల నుండి ఓటరు యొక్క కులం, ఫోన్ నంబర్ ను అనధికారికంగా సేకరిస్తున్నారని వారు ఆరోపించారు. ఇది ఓటర్లను ప్రలోభ పెట్టేందుకుచేస్తున్న పన్నాగమే... ఇప్పటికే కొన్నివర్గాల వారికి తాయిలాలు ఇచ్చి ఉన్నారని పేర్కొన్నారు. ఈ విషయమై స్పష్టమైన ఆధారాలున్నాయని, ఓటరు యొక్క కులం, ఫోన్ నంబర్ ను తన పెద్ద అల్లునితో సేకరించుట గురించి కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘాలకు పిర్యాదు చేయనున్నామని పేర్కొన్నారు. పల్నాడు జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిదులు అళ్ళ సాంబయ్య, పూజల వెంకట కోటయ్య, కంబాల వెంకటేశ్వరరావు, దివ్వెల శ్రీనివాసరావు ఈ విషయాన్ని వెల్లడించారు.

## పూర్వ విద్యార్థి రామకృష్ణారెడ్డి మృతికి సంతాపం



**మాచర్ల, మేజర్ న్యూస్ :** జాతీయ ప్రగతిశీల మహిళా సంఘం అధ్యక్షురాలు సంధ్య భర్త ఆరికట్ల రామకృష్ణారెడ్డి అనారోగ్య కారణాలతో శుక్రవారం తుది శ్వాస విడిచారు. ఆరికట్ల రామకృష్ణారెడ్డి 1977 నుంచి 79 వరకు మాచర్ల ఎస్ కె బి ఆర్ గవర్నమెంట్ కళాశాల పూర్వ విద్యార్థి. రామకృష్ణ రెడ్డి భార్య సంధ్య జాతీయ ప్రగతిశీల మహిళా సంఘం అధ్యక్షురాలు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు రామకృష్ణకు నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంఈఓ వేముల నాగయ్య, ఆదినారాయణ, చక్రధర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సాయి మార్కొండ రెడ్డి, రిటైర్డ్ డిప్యూటీ డియో ఓ గాదె రామకృష్ణ, గాదె కిరీట్ రెడ్డి, ఆదర్శ స్కూల్ ప్రిన్సిపాల్ కోలా రూఫస్, ఎస్ కె బి ఆర్ ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మీ కుమారి రామకృష్ణారెడ్డితోనున్న అనుబంధాన్ని వారి స్నేహాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ కె బి ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ కోలా శివాజీ రెడ్డికి, ఆ కళాశాల పూర్వ విద్యార్థి పెరిరెడ్డి లకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ కె బి ఆర్ కళాశాల అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# వీరప్పన్ తరహాలో గ్రావెల్ తరలింపు చేస్తున్నారు





**గురజాల, మేజర్ న్యూస్ :** కేజీఎఫ్, వీరప్పన్ తరహాలో అక్రమంగా గ్రావెల్ను గురజాల శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి తరలిస్తున్నారని గురజాల మాజీ శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు అన్నారు. గురజాల మండలంలోనీ మాడుగుల గ్రామంలో మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు రెండు రోజుల పర్యటనలో భాగంగా శనివారం అక్రమంగా మైనింగ్ తరలిస్తున్నారని ఆ గ్రావెల్ ప్రాంతానికి వెళ్లి ప్రజల సొమ్ముని ప్రభుత్వం అనుబంధి లేకుండా స్థానిక ఎమ్మెల్యే వారి ఆలోచనలు అడ్డగోలుగా మైనింగ్ చేస్తున్నారని విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ నేను శాసనసభ్యులుగా ఉన్నప్పుడు ఈ గ్రామాన్ని దత్తకు తీసుకుని సుమారు 25 కోట్ల అభివృద్ధి చేశామని, అందులో డ్రింకింగ్ వాటర్, డ్రైనేజీ, సిసి రోడ్ల నిర్మాణం, జిల్లాలో ఎక్కడా లేని సోషల్ వెల్ఫేర్ స్కూల్, పంచాయతీ బిల్డింగ్, పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడితే, 2019 తర్వాత వైఎస్ఆర్సిపి అధికారం వచ్చిన తర్వాత కాసు మహేష్ రెడ్డి ఎమ్మెల్యే అయిన తమ నాయకులతో కలిసి ఈ గ్రామంలో పూర్తిగా అవినీతి, అరాచకాలు చేస్తున్నారనీ, ఎటువంటి అనుమతి లేని

**యరపతినేని శ్రీనివాసరావు**

వందల కోట్ల గ్రావెల్ బయట ప్రాంతాన్ని తరలించే అమ్ముకుంటున్నరని అన్నారు. ప్రభుత్వ భూమిలో స్థానిక ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి విలువైన రాయిని విదేశీ తరలిస్తూ, ఒక కేజీఎఫ్ తరహాలో, ఒక వీరప్పన్ తరహాలో ఈ దోపిడీ చేస్తున్నారని, ఇలా అక్రమ తవ్వకాలు చేస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ఒక మైనింగ్ అధికారి, రెవిన్యూ అధికారి, విజిలెన్స్ అధికారి, పోలీస్ అధికారి, రాష్ట్రంలో అధికారం ఉందా ప్రభుత్వం ఉందా అంటూ ఆలోచించుకోవాలని ప్రశ్నించారు. ప్రజా ప్రతినిధులు ప్రభుత్వాన్ని ప్రజన్ని పాలించమంటే, బయట ప్రాంతాన్నించి వచ్చి ఈ పల్నాడులో వచ్చి అంతర్జాతీయ స్మగ్లర్ లాగా తయారు గ్రావెల్ తరలిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రతిఘటన చర్యలు తీసుకోవాలని కోరారు. అతని వెంట మాజీ ఎంపీపీ పులుకూరి కాంతారావు, టిడిపి మండల కన్వీనర్ జమ్మిగుంపుల లక్ష్మీనారాయణ, మాడుగుల నాయకులు యాగంటి రామారావు, చావా రామారావు, మాజీ జెడ్పిటిసి శ్యామ్, మండల టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మైనింగ్ డాన్ ఎవరో ప్రజలకు తెలుసు..



**దాచేపల్లి, మేజర్ న్యూస్ :** మైనింగ్ దోపిడీ వ్యవస్థలో మైనింగ్ డాన్గా పేరుపొందిన ఎరపతినేని శ్రీనివాసరావుకి ఎలా తెలుస్తాయి పర్మిషన్ అంటే ఏమిటో అని గురజాల ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి అన్నారు. శనివారం గురజాల మండలం మాడుగుల లో లీజు ఉన్న క్వారీలను తనిఖీ చేసి లీజులు లేవన్నట్లుగా చూపించాడని ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి చెప్పుకొచ్చారు. ఎంతో చారిత్రక ప్రదేశమైనా మాడుగుల్లో మిషన్ లేకుండా వేల టన్నులు గ్రావెల్ ను తరలించుకుపోయారన్నారని ఎరపతినేని ఆరోపించడం విడ్డూరంగా ఉందన్నారు. 2008లోనే లీజులు ఉన్నాయన్నారు. లీజు విషయం తెలుసుకోకుండా గ్రామస్తుల మభ్యపరచడానికి వేల టన్నుల మట్టి ని తరలించారని చెప్పటం సిగ్గుచేటు అన్నారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఎరపతినేని ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారన్నారు. అయితే తిరుపతి నేను చేస్తున్న ఆరోపణను అబద్దాలను గురజాల నియోజకవర్గం ప్రజలు నమ్మే పరిస్థితి లేదని ఎరపతినేని తెలుసుకోవాలన్నారు. ఇలాంటి చౌకబార్

**యరపతినేని కౌంటర్ ఇచ్చిన ఎమ్మెల్యే కాసు**

విమర్శలకు చెక్ పెట్టాలని ఎన్నో మార్లు బహిరంగ చర్చకు రావాలని పిలుపునిచ్చిన వారిలో స్పందన లేదని ఎమ్మెల్యే కాసు అన్నారు.ఇదిలా ఉండగా, పల్నాడులో మైనింగ్ దొంగ, డెకాయట్ దొంగ,బంధీ పోటు దొంగ ఏవరనేది ఈ ప్రాంతంలో అందరికి తెలుసున్నారు. 2014 నుంచి 2019 వరుకు బంధీ పోట్లు దోచుకునట్టు గురజాల నియోజకవర్గంలో అక్రమంగా మైనింగ్ చేసింది నీవు కాదా ఎరపతినేని అని ప్రశ్నించారు.గురజాల మాడుగుల మైనింగ్ కి సంబందించి వారికి 2008 లోనే లీగల్ పర్మిషన్ ఇచ్చారు.మాడుగుల గ్రామానికి యరపతినేని చేసిన అభివృద్ధి పై దమ్ముంటే అభివృద్ధి బహిరంగ చర్చకు రావాలని మరోసారి పిలుపునిచ్చారు. విలేకరుల సమావేశంలో దాచేపల్లి మున్సిపల్ చైర్మన్ కొప్పుల సుబ్బమ్మ సాంబయ్య,మండల కన్వీనర్ కోట కృష్ణ, తంగడ వైసిపి నేతలు వీరస్వామి, నరసింహారెడ్డి, ఎర్రయ్య తదితరులు ఉన్నారు.

# సోషల్ మీడియా వేధికగా.. ప్రతిపక్షాల విమర్శలకు కౌంటర్లు

(మొదటి పేజీ తరువాయి)




55 రోజులు ఉండటంతో సోషల్ మీడియా వేధికగా ప్రతిదాడి చేయాలని ఆదేశాలు ఇచ్చినట్లు తెలుస్తోంది.రాష్ట్రంలో ఇప్పటికే అన్నీ పార్టీలలోఎన్నికల మూడ్ వచ్చిన నేపథ్యంలో అధికార పార్టీపై విమపక్షాలు చేస్తున్న క్రమంలో విమర్శలును తిప్పికొట్టక పోతే ప్రజలు అవే నిజమని భావిస్తారన్న సంకేతం వస్తున్న తరుణంలో వాటికి ధీటుగా బదులు లివ్వాఆలని నిర్ణయించారు. ఇందులో భాగంగా గ్రామ స్థాయి నుంచే ప్రతిపక్షాల విమర్శలకు ప్రతివిమర్శలుచేయాలనినిర్ణయించారు. ఈ మేరకు గ్రామ స్థాయిలో ఏర్పాటు చేసిన సచివాలయ కన్వీనర్లను రంగంలోకి దించడంతో పాటుగా, పార్టీ అనుబంధ సంఘాలను, విభాగాలలో పనిచేస్తున్న పార్టీ నేతలను రంగంలోకి దించి ప్రతి పక్షాల విమర్శలకు ప్రతి విమర్శలు చేయాలని ఆదేశించినట్లు తెలుస్తోంది.

**మౌత్ పబ్లిసిటీకి అధిక ప్రాధాన్యత నివ్వాలి:**

ప్రతిపక్షాలు విమర్శలకు ప్రతి విమర్శలతో పాటుగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికి తిరుగుతూ మౌత్ పబ్లిసిటీ చేయాలని ఆదేశించినట్లు తెలుస్తుంది. ఇప్పటికే ప్రతి ఇంటికీ అందుతున్న ప్రభుత్వ పథకాలు వారి మదిలో నిలిచే విధంగా ప్రచారం చేయాలని ముఖ్యమంత్రి సూచించినట్లు తెలుసోంది. ఇదిలావుండగా, ప్రభుత్వంపై విపక్షాలు అనవసరంగా విమర్శలు చేస్తున్నాయని వారి విమర్శలలోని లోపాలను ప్రజలకు వివరించిప్రతిపక్షాలను ప్రజలలలో మైనస్ చేయాలని ఈ మేరకు ప్రత్యేక వ్యవస్థను రూపొందించుకోవాలని వైసిపి అధిష్టానం సూచిస్తుంది.

**క్షేత్ర స్థాయిలో కార్యకర్తలకు భరోసా కల్పించాలి:**

విమక్షాలు చేస్తున్న విమర్శలపై ఎదురు దాడి చేయడంతో క్షేతస్థాయిలో ఉన్న కార్యకర్తలకు నైతిక బలం ఇచ్చినట్లుగా ఉంటుందని ఈ మేరకు వ్యవస్థను తయారు చేయాలని పార్టీ అనుబంద విభాగాల అధిపతి విజయశాయి రెడ్డిని ఆదేశించినట్లు సమాచారం అందుతోంది. ఈమేరకు అన్నీ విభాగాలతో త్వరలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు తెలుసోంది. ఈరెండు మాసాలు ఇవే పనులు ప్రతిపక్షాలు చేస్తాయని దానికనుగుణంగా చర్యలు తీసుకోవాలని సూచించినట్లు తెలుస్తోంది.

# ఫాస్టాగ్ల నుంచి పేటీఎం పేమెంట్ బ్యాంక్ తొలగింపు

**నేటి దినపత్రిక సూర్య బ్యూరో, పల్నాడు**

పేటీఎంపై కేంద్ర బ్యాంక్ ఆర్బీఐ కఠిన ఆంక్షలు విధించిన నేపథ్యంలో ఇండియన్ హైవేస్ మేనేజ్మెంట్ కంపెనీ కీలక చర్యకు ఉపక్రమించింది. టోల్గేట్ల వద్ద చెల్లింపులకు ఉపయోగించే ఫాస్టాగ్ల నుంచి పేటీఎం పేమెంట్ బ్యాంక్ను తొలగించింది. ఫాస్టాగ్ల కొనుగోలుకు సూచించిన 32 అధికారిక బ్యాంకుల జాబితా నుంచి పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ను తప్పించింది. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ను మినహాయించి ఇతర ఆథరైజ్డ్ బ్యాంకులతో అనుసంధానించిన ఫాస్టాగ్లను కొనుగోలు చేయాలని వినియోగదారులకు సూచించింది. ఈ నిర్ణయం దాదాపు 20 మిలియన్ల మంది పేటీఎం ఫాస్టాగ్ వినియోగదారులపై ప్రభావం చూపనుంది. వీరంతా కొత్త ఆర్ఎఫ్ఐడీ (%ఌఎఅశీ-టతీవ-నబవఅఎ అనవత్అటఅఉఱఅశీఅ%) స్టిక్కర్లను తీసుకోవాల్సి ఉంటుంది. కాగా ఫాస్టాగ్ల ఆథరైజ్డ్ బ్యాంకుల జాబితాలో ఎయిర్టెల్ పేమెంట్స్ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, ఎస్బీఐతో పాటు ఇతర అనేక బ్యాంకులు, పేమెంట్ కంపెనీలు ఉన్నాయి. ఫాస్టాగ్ల అధికారిక బ్యాంకుల జాబితా నుంచి పేటీఎంను తొలగించడంతో ఆ సంస్థ పెద్ద సంఖ్యలో కస్టమర్లను కోల్పోనుంది. మార్కెట్లో పోటీ నెలకొన్న నేపథ్యంలో యూజర్లను చేజార్చుకోనుంది. ఆంక్షలు తొలగిపోయాక మళ్లీ రెగ్యులేటరీ సంస్థల ఆమోదం పొంది ఈ స్థాయిలో కస్టమర్లను పొందడమంటే చాలా కష్టమని నిపుణులు చెబుతున్నారు. మరోవైపు ఆర్బీఐ ఆంక్షల నేపథ్యంలో పేటీఎం మార్కెట్ విలువ అంతకంతకూ క్షీణిస్తోంది. గత 11 రోజుల వ్యవధిలో కంపెనీ షేర్లు ఏకంగా 57 శాతం మేర పతనమయ్యాయి. అంటే సుమారు రూ.27 వేల కోట్లు నష్టపోయినట్టయ్యింది.

# రైతులపై దాడి అమానుషం : కరాలపాటి



**దాచేపల్లి,మేజర్ న్యూస్ :** తమ సమస్యల సాధనలో భాగంగా రైతులు చేస్తున్న ఆందోళన ఆందోళన పై దాడి చేసి విచక్షణ రహితంగా కొట్టడం కేంద్ర ప్రభుత్వం అమానుష చర్యని రాష్ట్ర కాంగ్రెస్ మైనార్టీ డిపార్ట్మెంట్ కార్యదర్శి కరాలపాటి జానీ అన్నారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పంజాబ్, హర్యానా రాష్ట్రాలకు సంబంధించిన లక్షలాది రైతాంగం రైతు పంటలకు మద్దతు ధర నిర్ణయించాలని, వెంటనే అమలు చేయాలని, రైతులకు రుణమాఫీ, రైతు పండించిన పంటలకు బీమా సౌకర్యం కల్పించాలని, వెంటనే అమలు చేయాలని, రైతాంగాన్ని ఆదుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఢిల్లీ నగరంలో ప్రదర్శన చేసి ప్రధాని నరేంద్ర మోడీకి మెమొరాండం ఇచ్చేందుకు యాత్రగా ఢిల్లీకి చేరుకుంటున్న రైతులపై మోడీ, బిజెపి కేంద్ర ప్రభుత్వం, హర్యానా రాష్ట్ర బిజెపి ప్రభుత్వాలు ప్రయోగించిన దమనకాండ ను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. 200 పైగా రైతు సంఘాలతో కూడిన సంయుక్త కిసాన్ (నాన్ పొలిటికల్) కిసాన్ మజ్దూర్ మోర్చాలు ఇచ్చిన పిలుపుమేరకు శాంతియుతంగా నిరసన తెలిపేందుకు ఢిల్లీకి వస్తున్న రైతులను అడ్డుకునేందుకు, రోడ్ల పైన ఇనుప మేకులు ఏర్పాటు చేయటం, రోడ్లకు కందకాలు త్రవ్వటం, రోడ్లకు అడ్డంగా సిమెంటు దిమ్మెలు పెట్టి రైతులను అడ్డుకునేందుకు, దుర్మార్గమైన, దారుణమైన ప్రయత్నాలను అధిగమించి ఢిల్లీ చేరుకున్న రైతాంగం పై లాఠీలతో ఇరుచుకుపడటం, డ్రోన్ల ద్వారా ఆకాశము నుంచి బాష్ప వాయు ప్రయోగించడం, కర్ణభేరి హానికర శబ్ద ఆయుధాల ప్రయోగం, లాంటి తీవ్ర అణిచివేత చర్యలకు దిగటం, దుర్మార్గమైన, దారుణమైన చర్యలకు పాలుపడుతున్న మోడీ ప్రభుత్వ విధానాలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది. రైతులపై అత్యంత హేయ మైన చర్యలకు పాల్పడుతున్న మోడీబిఅమిత్ షా ల ప్రభుత?ం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుంది.

# హత్య కేసు నమోదు

**గుంటూరు, మేజర్న్యూ :** ఈనెల 10వ తేదీన గుంటూరు రూరల్ ఏటుకూరులోని శ్రీ తిరుమల అయ్యప్ప రియల్ ఎస్టేట్ ప్లాట్లలో సుమారు 35 సంవత్సరాల వయస్సు గల ఒక గుర్తుతెలియని మహిళను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు మారణాయుధాలు ఉపయోగించి ఆమె తల కుడి వైపు నుదురుపై, కుడి కన్ను క్రింద, నోటిపై గాయాలు గాయాలు కలుగజేసి చంపిన విషయం గురించి నల్లపాడు పోలీసు స్టేషన్లో సీ.ఐ. కేసు రిజిస్టర్ చేసి దర్యాప్తు చేసి సదరు కేసులోని నిందితుడు అయిన రేటూరీ నాగరాజు అను అతడిని ది 16.02.2024 వ తేదీన అదుపులోకి తీసుకోగా అతడు సదరు గుర్తు తెలియని మహిళ అయిన కలవ నాగపూజ, నల్లచెరువు, గుంటూరు నివాసి అని ఆమెను చంపినట్లుగా ఒప్పుకోగా సీఐ సిహెచ్ రాంబాబుసదరు ముద్దాయిని అరెస్టు చేసి కోర్టుకు పంపగా జడ్జి అతనికి రిమాండు విధించి నందున గుంటూరు జిల్లా జైలుకు ముద్దాయిని తరలించడమైనది.

# వాలంటీర్లు... సేవా సైనికులు

- అవినీతి, వివక్షతకు తావులేని సంక్షేమ వారధులు
- ఎదల భవిష్యత్తు మార్చే యుద్ధంలో మీరు సిద్ధంగా ఉండాలి
- "వాలంటీర్లకు వందనం" కార్యక్రమంలో రాష్ట్ర జల వనరుల శాఖామాత్యులు అంబటి రాంబాబు

**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్**

యువ ముఖ్యమంత్రి జగనన్న అందిస్తున్న సంస్కరణల సుపరిపాలనను , సంక్షేమ పథకాలను ఒక్క రూపాయి అవినీతి, వివక్షత లేకుండా నేరుగా ప్రజలకు అందిస్తున్న సేవా సైనికులు, సంక్షేమ వారధులు వాలంటీర్లని రాష్ట్ర జల వనరుల శాఖ మాత్యులు అంబటి రాంబాబు అన్నారు శనివారం మండల పరిషత్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన "వాలంటీర్లకు వందన " కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరో రెండు నెలల పాటు పేదల భవిష్యత్తు మార్చేందుకు మనమందరం చేస్తున్న యుద్ధంలో మీరు సిద్ధంగా ఉండాలని అంబటి పిలుపునిచ్చారు. యువ ముఖ్యమంత్రి మిమ్మల్ని భావి లీడర్లుగా భావిస్తున్నారని ఆ దిశగా మీరు శక్తి వంచన లేకుండా కృషి చేయాలన్నారు. తెలుగుదేశం హయాంలో జన్మభూమి కమిటీల పేరుతో దోపిడీ పర్వం కొనసాగగా జగనన్న పరిపాలనలో సామాజిక సేవ ఔదార్యం కొనసాగిందన్నారు. కరోనా సమయములోనూ, వృద్ధులకు, వికలాంగులకు ఒకటో తేదీనే సూర్యోదయం కంటే ముందుగా పింఛను అందించడంలో నీ సేవలు స్ఫూర్తివంతమన్నారు. అనంతరం మండల స్థాయిలో సేవారత్నం అవార్డుకు ఎంపికైన నందిగామ గ్రామానికి చెందిన వాలంటీర్లు ఆశాజ్యోతి,చట్టా రేణుక ,గుడిపూడి గ్రామానికి చెందిన అల్లం పోలేశ్వరి, అబ్బూరు గ్రామానికి చెందిన సయ్యద్ మొహిద్దీ న్ భాష , ధూళిపాళ్ళ గ్రామానికి చెందిన ఉదంతా లక్ష్మీ లకు ఒక్కొక్కరికి రూ. 30 వేల చొప్పున రూ1.50 లక్షల నగదు బహుమతిని, ప్రశంసా పత్రాన్ని అందించి శాలువాతో మంత్రి అంబటి, స్థానిక నేతలు సత్కరించారు. మండలంలో మిగిలిన 388 మందికి ఒక్కొక్కరికి రూ. 15 వేల చొప్పున రూ.58.20 లక్షలు నగదు పురస్కారాన్ని అధికారులు పంపిణీ చేయనున్నారు. వెరిసి మండల వ్యాప్తంగా 404 మంది వాలంటీర్లకు గాను రూ. 59 లక్షల 70 లను ప్రభుత్వం ప్రోత్సాహంగా అందిస్తున్నామని అధికారులు వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ షేక్ యలవర్తిపాటి జై బోన్ బి, రూరల్ మండల కన్వీనర్ రాయపాటి పురుషోత్తమరావు, రాష్ట్ర రైతు సలహా మండలి సభ్యులు కళ్ళం విజయభాస్కర్ రెడ్డి, సంకటి సామ్ సన్, పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు అచ్యుత శివప్రసాద్ ఎస్సీ సెల్ అధ్యక్షులు చిలక జైపాల్ ఎంపీడీవో జగదీష్, పంచాయతీ కార్యదర్శులు వాలంటీర్లు తదితరులు ఉన్నారు.

## మదర్ సాహెబ్ రాజీనామా చేసి పోటీ చేయాలి : మైనార్టీ నాయకులు



**మాచర్ల టౌన్, మేజర్ న్యూస్ :** మదర్ సాహెబ్‌కు దమ్ముంటే తన కౌన్సిలర్ పదవికి రాజీనామా చేసి పోటీ చేయాలని వైఎస్ఆర్సిపి మాచర్ల పట్టణ మైనార్టీ నాయకులు అన్నారు. శుక్రవారం మదర్ సాహెబ్ ప్రెస్మీట్ కు కౌంటర్ గా వైఎస్ఆర్సిపి మైనార్టీ నాయకులు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో శనివారం ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో సామాజిక న్యాయం లేదని, తనకు పదవి ఇచ్చారు కానీ మాట్లాడే హక్కు లేకుండా తన గొంతు నొక్కారని మదర్ సాహెబ్ అనడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. మదర్ సాహెబ్ తన వార్డులోని అభివృద్ధి పనులలో తనకు వాటా కావాలని అడిగితే గొంతు నొక్కిన మాట వాస్తవమేనని అన్నారు. ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి గురించి వైసీపీ ప్రభుత్వం గురించి మాట్లాడే అర్హత మదర్ సాహెబ్ కు లేదని ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి మైనార్టీల సంక్షేమానికి, నియోజకవర్గ అభివృద్ధికి ఎంత కృషి చేశారో నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసని అన్నారు. సామాజిక న్యాయం వైసీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డితోనే సాధ్యపడిందని వివరించారు. ఈ మీడియా సమావేశంలో పట్టణ జేసీఎస్ కన్వీనర్ షేక్ కరిముల్లా, స్టేట్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ ఉప్పలపాడు జానీ, కౌన్సిలర్లు షేక్ నాగుల్ మీరా, షేక్ మస్తాన్, షేక్ దస్తగిరి, షేక్ సుభాని, షేక్ జలీల్, షేక్ యాసిన్, షేక్ అంగర్ భాష, గులా హుస్సేన్, షేక్ సులేమాన్, షేక్ కరిముల్లా, అల్లావుద్దీన్, భాషిత్, ముస్తఫా, నజీర్, తదితర మైనార్టీ నాయకులు ఉన్నారు.

## వైసీపీ మేనిఫెస్టో కోసం ఎదురుచూపులు

### రైతు రుణమాఫీ ప్రకటన ఉండొచ్చన్న సమాచారం?

**నేటి దినపత్రిక సూర్య బ్యూరో, పల్నాడు**



అనంతపురం జిల్లా రాప్తాడులో రేపు వైసీపీ నిర్వహిస్తోన్న సిద్ధం బహిరంగ సభలో సీఎం జగన్ ఎన్నికల మేనిఫెస్టో ప్రకటిస్తారని సమాచారం. వృద్ధులు, వితంతువుల పెన్షనును రూ.4వేలకు పెంచడంతోపాటు రైతు రుణమాఫీ అంశాలు అందులో ఉంటాయని వార్తలు వస్తున్నాయి. అలాగే మహిళల కోసం సరికొత్త పథకాలను ప్రకటిస్తారని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. దీంతో మేనిఫెస్టోపై రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది

## ఏ క్షణమైనా ఎన్నికల షెడ్యూల్

### ఎన్నికల ప్రధానాధికారి ముకేశ్ కుమార్ మీనా




**నేటి దినపత్రిక సూర్య బ్యూరో, పల్నాడు :** సార్వత్రిక ఎన్నికలకు ఎన్నికల షెడ్యూల్ ఏ క్షణమైనా రావొచ్చని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధి కారి ముకేష్ కుమార్ మీనా వెల్లడించారు. ఆయన రాష్ట్రంలోని జిల్లాల కలెక్టర్లతో ఈ రోజు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహిం చారు. కేంద్ర ఎన్నికల సంఘం ఏ క్షణమైనా ఎన్నికల షెడ్యూల్ ప్రకటించే అవకాశం ఉందని అన్ని జిల్లాల్లో ఎన్నికల విధుల్లో పాల్గొనే అధి కారులు, సిబ్బందికి ఎన్నికలలో పనిచేసే శిక్షణ పూర్తి చేయాలని కలెక్టర్లకు ముకేష్ కుమార్ ఆదేశించారు. ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని కోరారు.

## అనంతపురం సభను ఎన్నికల సభగా నిర్వహిస్తున్నాం : పెద్దారెడ్డి

**గుంటూరు, మేజర్ న్యూస్ :** సిద్ధం అనంతపురం సభను ఎన్నికల సభగా నిర్వహిస్తున్నాం. వైసిపి శ్రేణులకు ఈ సభ మంచి సందేశాన్ని ఇస్తుంది. సభ అనంతరం వైసిపి ఎన్నికల ఊపు అందుకుంటుంది. అందుకే ప్రతిష్ఠాత్మంగా తీసుకుని సభ విజయవంతానికి కృషి చేస్తున్నాం. రాబోయే ఎన్నికలకు పూర్తిగా వైసిపి శ్రేణులు సన్నద్ధం అవుతాయి. రాష్ట్ర ప్రజలందరూ వైసీపీ పట్ల ఆకర్షితులు అవుతారు. ఈ సభతో రాష్ట్రంలో మూడు సిద్ధం సభలు పూర్తి అవుతాయి. గత ఎన్నికల కంటే అత్యధిక స్థానాలు సాధించేందుకు ఈ సభ ఊతం ఇస్తుంది. రాష్ట్రంలో అతి పెద్ద సభగా ఈ సిద్ధం సభ నిలుస్తుంది. రాష్ట్ర ప్రజలందరికీ సిఎం జగన్ సందేశం అందుతుంది. ఏడు పార్లమెంట్ నియోజకవర్గాల నుండి వైసిపి శ్రేణులు ఈ సభలో పాల్గొంటున్నారు. 2024 ఎన్నికల్లో 151 కంటే ఎక్కువ స్థానాలు గెలుచుకుంటామన్నారు.

## 34వ డివిజన్‌లో బాబు ష్యూరిటీ - భవిష్యత్ గ్యారంటీ



**గుంటూరు, మేజర్‌న్యూస్ :** శనివారం సాయంత్రం టీడీపీ ఇన్‌చార్జి కోవెలముడి రవీంద్ర, జనసేన గుంటూరు పశ్చిమ నియోజకవర్గ సమన్వయ కర్త బోనబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో 34వ డివిజన్ బ్రాడీపేట, గురవయ్య హై స్కూల్ పక్కన బేకరీ వద్ద నుండి టీడీపీ,జనసేన మిత్ర పక్షాల డివిజన్ అధ్యక్షుల నేతృత్వంలో, బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి తిరిగి కరపత్రాలు పంచుతు, ప్రజల సమస్యలు తెలుసుకుంటూ, మేమున్నాం అనే బరోసా ఇస్తు, కరపత్రాలలో ఉన్న అంశాలు ఉన్న సూపర్ సిక్స్ : మహాశక్తి, అన్నదాత, యువగళం, బీసీ లకు రక్షణ చట్టం, ఇంటింటికి నీరు, పూర్ టూ రిచ్, వివరస్తూ జరిగిన కార్యక్రమంలో తాళ్ళ వెంకటేష్ యాదవ్ పాల్గొన్నారు.

# చంద్రబాబుది సంక్షేమం.. జగన్ రెడ్డి శాడిజం

### మాజీమంత్రి ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రులుగా చంద్రబాబుది సంక్షేమం.. జగన్ రెడ్డిది శాడిజం అనే విషయం 5ఏళ్ల లో ప్రతిఒక్కరికీ అనుభవంలోకి వచ్చిందన్నారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు. అందుకే ఎన్నికలు ఎప్పుడెప్పుడు వస్తాయా ఆ సైకో రెడ్డికి ఎగ్జిట్ బటన్ నొక్కి విముక్తి పొందుదామా అని ప్రజలంతా ఎదురు చూస్తున్నారన్నారు. అందుకే ఇప్పుడు జగన్ ఓటమి సంకేతాలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారని, అందుకే కొత్త మార్గాల్లో ప్రజల్ని మోసం చేయడం, బెదిరించడంపై దృష్టి పెట్టినట్లు కనిపిస్తోందని



అన్నారు. జగన్ ఓడిపోతే సంక్షేమ పథకాలు ఆగిపోతాయి అన్నది పచ్చి అబద్ధమన్నారు. సంక్షేమ పథకాలు జగన్ రాక ముందు కూడా ఉన్నాయి. జగన్ పోయిన తర్వాత కూడా కొనసాగుతాయి అని స్పష్టం చేశారు. శనివారం కృష్ణమహల్ రోడ్‌లోని టీ9 టీ దుకాణం వద్ద ఆకస్మికంగా ఆగిన ప్రత్తిపాటి స్థానికులతో ఈ మేరకు కీలక వ్యాఖ్యలు చేశారు. రహదారి మీద వెళ్తుండగా తన వాహనం ఆపి మరీ టీ స్టాల్‌కు వెళ్లిన ప్రత్తిపాటి అక్కడే ఉన్న కొందరు స్థానికులతో మాట్లాడారు. వారి సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. చాయ్ పే చర్చా తరహాలో కాసేపు వారితో ముచ్చటించిన ప్రత్తిపాటి వారితో కలిసి టీ కూడా తాగారు. తెదేపా వస్తే అంతా మంచే జరుగుతుందని వారికి ప్రత్తిపాటి భరోసా ఇచ్చారు. మరింత సంక్షేమం దిశగా చంద్రబాబు ఆలోచనలు చేస్తున్నారని, సూపర్ సిక్స్ రూపంలో ఆ నమూనాల్ని ఇప్పటికే ప్రజల ముందు పెట్టారని గుర్తు చేశారు.

## సబ్ స్టేషన్ల నిర్మాణానికి స్థలం పరిశీలించిన మేయర్



**గుంటూరు, మేజర్ న్యూస్ :** గుంటూరు నగరంలోని 20,21 మరియు 22 డివిజన్ లలోని సంపత్ నగర్, పీకల వాగు కట్ట, పార్వతీపురం, రామచంద్రపురం, నల్లచెరువు, శ్రీనివాసరావు తోట, కృష్ణబాబు కాలనీ, వేణుగోపాల పురం మరియు తదితర ప్రాంతాల్లో మెరుగైన విద్యుత్ సరఫరా కోసం సుమారు 6 కోట్ల రూపాయలతో 33/11కె.వి. ఇండోర్ విద్యుత్ సబ్ స్టేషన్ మంజూరు అయిన సందర్భంగా, దాని నిర్మాణం కోసం నగరంలోని ఏటుకూరు రోడ్డు నందు గల నగర పాలక సంస్థ ట్రాన్సిట్ పాయింట్ వద్ద, కొబ్బరి తోట ప్రాంతంలో, శ్రీనివాసరావు పేట స్మశాన వాటిక ప్రాంతాల యందు నగర పాలక సంస్థ, విద్యుత్ మరియు పబ్లిక్ హెల్త్ అధికారులతో కలిసి వివిధ స్థలాలను నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు శనివారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ నిమ్మల వెంకటరమణ, నగర పాలక సంస్థ ఇ.ఇ. సుందర రామిరెడ్డి, పబ్లిక్ హెల్త్ ఎస్.ఇ. శ్రీనివాసులు, ఎలక్ట్రిసిటి ఎస్.ఇ. తిరుమలశెట్టి శ్రీనివాసరావు, ఇ.ఇ.లు, డి.ఇ.ఇ. లు, ఏ.ఈ. లు,సర్వేయర్లు మరియు వారి సిబ్బంది,స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

## వైసీపీ రాష్ట్ర లీగల్ సెల్ సెక్రటరీగా సీ కె



వినుకొండ, మేజర్‌న్యూస్

స్థానిక శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు సహకారంతో రాష్ట్ర వైఎస్ఆర్సిపి లీగల్ సెల్ న్యాయవిభాగానికి సెక్రెటరీగా కర్నాటి చెన్నకేశవరెడ్డి నియమితులైనారు అందులో భాగంగా బొల్లా బ్రహ్మనాయుడు చేతుల మీదుగా పార్టీ కార్యాలయంలో పూలమాలలతో దుశ్శాలువలతో ఘనంగా సత్కరించారు . సీనియర్ న్యాయవాది చెన్నకేశవరెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం శ్రమించే వారిని పార్టీ ఎప్పుడు గుర్తిస్తుందని మన నమ్మకంతో నాకు కేటాయించిన ఈ పదవి ద్వారా ఇంకా నాకు బాధ్యత పెరిగిందని నిత్యం పార్టీ కార్యకర్తలకు అందుబాటులో ఉంటా వారికి చట్టపరమైన సేవలు అందిస్తానని ఈ నా నియమాకానికి సహకరించిన పల్నాడు జిల్లా అధ్యక్షులు ఆరెకూటి. శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షులు ఎం. మనోహర్ రెడ్డి, రాష్ట్ర లీగల్ సెల్ జనరల్ సెక్రెటరీ పోలూరి. వెంకట రెడ్డి, వారికి ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక శాసనసభ్యులు మాట్లాడుతూ సీనియర్ న్యాయవాది పార్టీకి నిత్యము సేవలందిస్తున్న చెన్నకేశవరెడ్డి లాంటి వారికి పెద్ద పదవి రావడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సిహెచ్. వీరాంజనేయ చౌదరి, సెక్రటరీ కే. హనుమంతరావు, సీనియర్ న్యాయవాది ఏజీపీ ఎమ్ ఎన్. ప్రసాద్, వినుకొండ నియోజకవర్గం లీగల్ సెల్ చైర్మన్ జి. సురేష్, కుమార్ సెక్రెటరీ దగ్గుపాటి. విజయ్, సీనియర్ న్యాయవాది ఎం. ఎలేష బాబు, గౌస్ మొహుద్దీన్, ఎం. అశోక్ బాబు, జెట్టి. తిరుపతిరావు, శేఖర్ బాబు, సోమశేఖరు, దూల. నాగరాజు, మల్లికార్జున రెడ్డి, శ్రీనివాసరెడ్డి, బాబు, రామాంజి, సోమిరెడ్డి, ఆర్ .సామ్రాజ్యం, రెడ్డి. నాగ పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఆకలి తీరుస్తున్న అన్నదాత రాజేష్ నాయుడు



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్

పట్టణంలోని అడ్డరోడ్డు సెంటర్ లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు ఏర్పాటుచేసిన జగనన్న ఉచిత భోజన క్యాంటీన్ నిత్యం వందలాదిమంది పేదల ఆకలి తీరుస్తోంది. మన ఊరు.. మన రాజేష్... విజయీభవా... అంటూ నియోజకవర్గ ప్రజానీకం నినదిస్తోంది. శనివారం భోజనం కాంటీన్ వద్ద 28వ వార్డు వైఎస్ఆర్సిపి యూత్ ప్రెసిడెంట్ పఠాన్ సుభాని ఖాన్, షేక్ కరీముల్లా, షుకురు, రాజశేఖర్, షేక్ దరియావలి పలువురు పాల్గొని సేవలందించారు.





# మీడియా వారధియే కాదు ప్రజాస్వామ్య సారధి

రెంటచింతల మేజర్ న్యూస్

ప్రజాస్వామ్య పరిరక్షణలో సారథిగా మీడియా కీలక పాత్ర పోషిస్తూ ప్రజలకు,ప్రభుత్వానికి వారధి గా నిలిచి సమాచార సేవలందించే పత్రికా విలేకరు లపై ఇసుక మాఫియా దాడి దుర్మార్గమని, ప్రజా స్వామ్యవాదులంతా దీనిని ముక్తకంఠంతో ఖండిం చాలని వివిధ రాజకీయ నేతలు పేర్కొన్నారు.ఇసుక అక్రమాలను వెలికి తీసేందుకు వెళ్ళిన అమరావతి విలేకరిపై ఇసుక మాఫియా దాడికి నిరసనగా శనివారం మండల కేంద్రమైన రెంటచింతలలో తెలుగుదేశం, సీపీఐ,ఎమ్మార్పీఎస్, కన్నెగంటి హనుమంతు సేవా సంఘం నాయకులు రెంటచింతల మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం నుంచి ర్యాలీ నిర్వహించి నినాదాలు చేస్తూ తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ధర్నాను ఉద్దేశించి మండల సీపీఐ కార్యదర్శి కేతావత్ రంగనాయకులు మాట్లాడుతూ అక్రమాలను వెలుగులోకి తెస్తున్న విలేకర్లపై దాడి దుర్మార్గ చర్య అని,ప్రజా సమస్యలపై ప్రజల పక్షాన నిలబడే వామపక్షాలు ప్రజాస్వామ్య పరిరక్షణకు దోహదపడే పత్రికల పక్షాన నిలిచి పత్రికా స్వేచ్ఛను కాపాడేందుకు రక్షణగా నిలుస్తామన్నారు. ఎమ్మార్పీఎస్ నేత శ్రీనివాసరావు మాట్లాడుతూ పత్రికా స్వేచ్ఛను హరించే అనాగరిక చర్యలను సభ్య సమాజం హర్షించదని పాలకులు గుర్తించాలన్నారు.టీడీపీ ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు మామిడి రవి మాట్లాడుతూ ఇసుక అక్రమాలు, అడ్డగోలు తవ్వకాలు వార్తలు వెలుగులోకి తీసుకువచ్చే విలేకరులపై దాడి రాష్ట్రంలో పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు.అమరావతి విలేకరిపై దాడి,హత్యాయత్నం,ఇసుక మాఫియా దారుణం రాష్ట్ర పాలనా తీరును బయట పెడుతోందన్నారు. సీనియర్ కమ్యూనిస్టు నాయకులు మరియదాసు మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ప్రజల హక్కులను,పత్రికా స్వేచ్ఛను కాపాడలేని పాలకులకు రానున్న ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్తారన్నారు. కన్నెగంటి హనుమంతు సేవా సంఘం నిర్వాహకులు నారాయణపురం శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాజ ప్రగతిని కాంక్షించే పత్రికా విలేకరులపై దాడి హేయమని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చిత్తశుద్ధితో దుండగులపై కఠిన చర్యలు తీసుకొని శిక్షించాలన్నారు.అనంతరం కార్యాలయం లో వినతి పత్రం అందజేశారు.విలేఖరి పై దాడికి స్పందించి సంఘీభావం తెలిపిన వామపక్ష,టీడీపీ, ఎమ్మార్పీఎస్,కన్నెగంటి హనుమంతు సేవా సంఘం,ఐకమత్యంతో తరలివచ్చిన వివిధ పత్రికా విలేకర్లకు ప్రెస్ క్లబ్ తరఫున అల్లరాజు కృతజ్ఞతలు తెలిపారు.

# వైసీపీకి ఇంకొక ఛాన్స్ ఇస్తే రాష్ట్రం సర్వనాశనమే: పెంటేల బాలాజీ

చిలకలూరిపేట, మేజర్ న్యూజ్



రాష్ట్ర భవిష్యత్తు, యువతకు భరోసా పవన్ కళ్యాణ్ తోనే సాధ్యమనే నమ్మకంతో రాష్ట్ర ప్రజలు ఉన్నారని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో -కన్వీనర్ పెంటేల బాలాజీ అన్నారు. శనివారం ఆయన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పర్యటన నేపథ్యంలో మాచర్లలోని హెలీప్యాడ్, సభావేదిక ప్రాంతాలను పార్టీ నాయకులతో కలసి పర్యటిం చారు. ఈ సందర్బంగా బాలాజీ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ నాయకత్వం ఈ రాష్ట్రానికి అవసర మని, కొత్త పరిశ్రమలు తేవటం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించటం, అవినీతి లేని పాలనతో ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఇప్పటికే పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారని తెలిపారు.. వైసీపీ పాలనలో రాష్ట్రాభివృద్ధి కోలుకోలేని దుస్థితికి వెళ్ళిపోయిందని ధ్వజమె త్తారు. ఒక నియంతకు, ఒక ఫ్యాక్షనిస్టుకి అధికా రం ఇస్తే ఎంత విధ్వంసం జరుగుతుందో ఐదేళ్ల జగన్ రెడ్డి పాలన చూస్తే అర్ధమవుతుందన్నారు. ప్రజాదరణ కోల్పోయిన జగన్ రెడ్డి ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చకొట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు. రానున్నది జనసేన-టీడీపీ కూట మి అని, రివర్స్ పాలనతో అన్ని విధాలుగా దేశంలోనే అథోపాతాళానికి దిగజారిన రాష్ట్ర ప్రతిష్టను , రాబోయే ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి స్థానంలో నిలబెడతారని ఆశాభావం వ్యక్తం చేశారు. జగన్‌రెడ్డి పాలనలో అన్ని వర్గాలను క్షోభకు గురి చేశారని... భవిష్యత్తుపై ఎన్నో ఆశలుపెంచుకున్న యువతను వంచించారని ఆవేదన వ్యక్తం చేశారు. భవిష్యత్తుపై ఎన్నో ఆశలు పెంచుకున్న యువతకు జనసేన పార్టీ భరోసా ఇస్తుందని తమ పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ స్పష్టం చేశారని , త్వరలో విడుదల చేసే ఉమ్మడి మేనిఫెస్టో వారి ఆకాంక్షలకు అనుగుణంగా ఉంటుందన్న విషయాన్ని కూడా స్పష్టం చేసినట్లు వెల్లడించారు. ప్రజలందరూ కుల మతాలకతీతంగా, పార్టీలకతీతంగా ఏకతాటిపైకి వచ్చి వైసీపీలేని ఆంధ్రప్రదేశ్ ను సాధించుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. వైసీపీ పాలనలో ప్రజలు కోల్పోయిన వాక్ స్వంతత్ర్యాన్ని , భద్రతను సాధించుకోవటానికి మరో స్వాతంత్ర్య పోరాటానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉండాలని పిలుపు నిచ్చారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో జనసేన - టీడీపీ కుటమి అధికారంలోకి రావడమే లక్ష్యంగా పనిచేయాలని జనసేనికులకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసేన నాయకులు, కార్యకర్తలు వున్నారు.

# మార్పు కావాలి కాంగ్రెస్ రావాలి నీ జయప్రదం చేయండి: ఇంచార్జ్ అట్లూరి విజయ్ కుమార్

వినుకొండ, మేజర్‌న్యూస్

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వైయస్ రాజన్న ముద్దుబిడ్డ వైఎస్ షర్మిలా రెడ్డి నాయకత్వంలో పల్నాడు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వినుకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అట్లూరి విజయ్ కుమార్ నాయకత్వంలో వినుకొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ నాగూర్ భాష అధ్యక్షతన జరుగుతున్న కార్యక్రమం మార్పు కావాలి - కాంగ్రెస్ రావాలి అనే నినాదంతో నియోజకవర్గ ఇన్చార్జ్ అట్లూరి విజయ్ కుమార్ మాట్లాడుతూ దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశీస్సులతో వైఎస్ షర్మిల రెడ్డి రాష్ట్రమంతటా అలుపెరగని పోరాటం చేస్తూ అవినీతి పరిపాలన సాగిస్తున్న రాక్షస పాలన కొనసాగిస్తున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం దిగిపోవాలని మా నాయకులు వైయస్ షర్మిల రెడ్డి రాష్ట్రమంతటా పోరాటం చేస్తూ ఉన్నారని అన్నారు అంతేకాదు రైతులు నిరుద్యోగులు యువత పట్ల జగన్మోహన్ రెడ్డి మొండి వైఖరిని తిప్పికొట్టే దిశగా రానున్న ఎలక్షన్ లో జగన్మోహన్



రెడ్డి ప్రభుత్వాన్ని గద్దె దించే దిశగా అడుగులు వేస్తూ ఉన్నారు అని అట్లూరి విజయ్ కుమార్ అన్నారు అంతేకాదు ఇటీవల సంబరాల రాంబాబు కి మా విద్యార్థి యువజన బాగా రాష్ట్ర అధ్యక్షులు మంత్రి కి శాంతియుతంగా వారి ఇంటికి వెళ్లి మినీ డీఎస్సీ వద్దు మెగా డీఎస్సీ ముద్దు అనే విధంగా ఇంటికి వెళ్ళుచుండగా దారి మధ్యలో పోలీసులను గుండాలగా మార్చి వీరిని అడ్డగించి పోలీసులు ద్వారా కొట్టించి కనీసం అర్జీ ఇచ్చుకునేటటువంటి పరిస్థితి కూడా సత్తెనపల్లిలో అంబటి వ్యవహార శైలి ఉంది అని అంటే అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నాము ఇలాంటి చర్యలు తీసుకుంటున్న అంబటి వల్ల రాష్ట్రంలో వైసిపి పాలన డిపాజిట్లు కూడా రాకుండా పోవడానికి ఇదొక నిదర్శనమని ప్రజల భావిస్తున్నారు అని అన్నారు, అంతేకాదు వినకొండ నియోజకవర్గంలో బొల్లా బ్రహ్మనాయుడు తీసుకుంటున్న దుశ్చర్యలను ప్రజల గమనిస్తూ ఉన్నారు వాటిలో భాగంగా నిన్న వారి సామాజిక వర్గానికి చెందిన ఒక వ్యక్తితో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ద్వారా కార్యాలయాలు కాంగ్రెస్ పార్టీ కార్య నిర్వహణ వ్యవహారాలు జరిపించటం హాస్యాస్పదంగా ఉంది అని అన్నారు ఇప్పటివరకు ఆ కార్యకర్త ఏ రోజు మా కాంగ్రెస్ పార్టీ వ్యక్తిగానూ ఏ కార్యక్రమాల్లో పార్టిసిపేషన్ ఉన్న వ్యక్తిగానూ ఎక్కడా కూడా మా కాంగ్రెస్ పార్టీకి సంబంధం లేనటువంటి వ్యక్తి ఈ ఆఫీసులు పెట్టించటం ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు విజ్ఞతకే వదిలేస్తున్నాం, గత ఐదు సంవత్సరాల నుంచి వినుకొండ నియోజకవర్గ ఇన్చార్జిగా బాధ్యతలు తీసుకొని ఐదు మండలాల్లో కమిటీలు వేసి అలుపెరగని పోరాటం చేస్తూ ప్రజల పక్షాన ప్రజా వ్యతిరేక కార్యకలాపాలు చేస్తున్న వైసిపి అరాచకాలను ఎండ కడుతూ ప్రజల పక్షాన కొట్లాడిన ఒక గొంతుకగా నేనున్నాను అని ముందుకు వచ్చినటువంటి పరిస్థితి మీ అందరికీ తెలిసినదే ఎలక్షన్ సమయంలో ఇలా ఎంతోమంది వచ్చి పోవటం జరుగుతుంది అని అన్నారు ఈ విషయమై నేను రాష్ట్ర కాంగ్రెస్ పెద్దలకు అధిష్టానం దృష్టికి నేను తీసుకెళ్లడం జరిగింది వారు సానుకూలంగా స్పందించడం జరిగిందని అన్నారు. ముఖ్యంగా సోమవారం అంటే 19వ తారీకు జరగనున్న మార్పు కావాలి కాంగ్రెస్ రావాలి అనే నినాదంతో వార్డు వార్డు పట్టణమంతా భారీ బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని ఈ యొక్క బైక్ ర్యాలీకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు నియోజకవర్గ నాయకులు అందరూ రావాలని ఇంచార్జ్ అట్లూరి విజయ్ కుమార్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వినుకొండ నియోజకవర్గం పట్టణ అధ్యక్షులు షేక్ నాగూర్ భాష రాష్ట్ర బీసీ సెల్ నాయకులు బత్తుల శ్రీనివాసరావు గారు ఎస్సీ సెల్ నాయకులు మైనారిటీ నాయకులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

## కన్నా ఆధ్వర్యంలో దళిత చైతన్యయాత్ర



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్
సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణ సూచనల మేరకు రాజుపాలెం మండలం, బలిజేపల్లి ,గ్రామంలో శుక్రవారం రాత్రి గ్రామ పార్టీ నాయకులను కలుపుకొని దళిత చైతన్య యాత్రలు నిర్వహించారు. ఈ యాత్ర లో భాగంగా జగన్మోహన్ రెడ్డి దళితులను ఎలా మోసం చేస్తున్నారో కరపత్రాలు ద్వారా వివరించారు. జగన్ ప్రభుత్వం రద్దు చేసిన 27 ఎస్సీ పథకాలు కరపత్రాల్లో పొందుపరిచి ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేసి ప్రచారం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షుడు పల్లపాటి పెద్దిరాజు, నాయకులు శనగ పూల వెంక య్య, కొలికొండ సీతారామయ్య, కొలికొండ శివయ్య, గడ్డి పర్తి యేసు రాజు, గడ్డి పర్తి సాంబయ్య, వాసా వెంకటేశ్వర్లు, శనగ పూల నరసింహా రావు, వర్ల శ్రీను, చాట్ల దేవదాస్, బొజ్జ కాంతారావు, బండారు నాగరాజు, చిలుక చంటి, వెలిశాల వెంకట్రావు, మల్లవరపు జోజి, జంగాల శ్రీనివాస్, చేవూరి జయరావు, చిలక మనోహర్, మురికిపూడి కమలాకర్ రావు, కస్తాల దాసు, జొన్నలగడ్డ యోహా తదితరులు ఈ ప్రచారం లో పాల్గొన్నారు.

## పేదలకు దుప్పట్లు పంపిణీ



విజయపురిసౌత్, మేజర్‌న్యూస్
స్థానిక ఆదరణ మానవ సేవా సమితి ఆధ్వర్యంలో మాచర్ల మండలం బోధనంపాడు చెంచుకాలనీ లో 30 మంది పేదలకు శనివారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆదరణ మానవ సేవా సమితి అధ్యక్షుడు పలుకూరి జోసెఫ్ బాబు మాట్లాడుతూ నిరుపేదల కోసం సేవా కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. విపి సౌత్ లోని ఎస్బిఐ మేనేజర్ ఫణీంద్ర కుమార్ సహకారంతో దుపట్లు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పసువేముల సర్పంచ్ దేవదానం,ఏపీఆర్జేసి అధ్యాపకులు పి.సుబ్బారెడ్డి,గంటా సత్యనారాయణ, రామయ్య,గ్రామస్తులు పాల్గొన్నారు.

## బీసీ గర్జన పోస్టర్ ఆవిష్కరణ



పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్
పిడుగురాళ్ల పట్టణంలోని బీసీ సంక్షేమ సంఘం కార్యాలయం నందు పట్టణ అధ్యక్షులు యడవల్లి కొండలు గౌడ్ అధ్యక్షతన బీసీ గర్జన భారీ బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్షులు కొక్కెర కొండలు యాదవ్ , పట్టణ ప్రధాన కార్యదర్శి దూదేకుల ఖాసీం సైదా, నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు డివి స్వామి, జిల్లా కార్యదర్శి చింతల అజయ్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ ఈనెల 25వ తేదీన జరగబోవు బీసీ గర్జన భారీ బహిరంగ సభకు గురజాల నియోజకవర్గంలోని బీసీ సోదర సోదరీమణులందరూ రాజకీయ పార్టీలకు అతీతంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు, ఈ యొక్క భారీ బహిరంగ సభకు ముఖ్య బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్ రావు, రాష్ట్ర యువజన అధ్యక్షులు కుమ్మరి క్రాంతి కుమార్, రాష్ట్ర అధికార ప్రతినిధి బాదుగున్నల శీను, రాష్ట్ర కళామండలి అధ్యక్షులు ముప్పన వెంకటేశ్వర్లు, పల్నాడు జిల్లా అధ్యక్షులు యామా మురళి రాష్ట్ర మరియు జిల్లా కార్యవర్గ నాయకులు విచ్చేస్తున్నారు. కావున నియోజకవర్గం బీసీ సోదర సోదరిమణులందరు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ యొక్క కార్యక్రమంలో నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ దూదేకుల సలీం, నియోజకవర్గ యువజన అధ్యక్షులు జిమ్ మస్తాన్, నియోజకవర్గ ఉపాధ్యక్షులు దాసరి నాగరాజు,కేకర్ల గిరి,పట్టణ గౌరవ అధ్యక్షులు నల్లబోతుల గాలయ్య, నియోజకవర్గ అధికార ప్రతినిధి కుంచెపు నాగలింగేశ్వరరావు, డాక్టర్ వెంకయ్య,షేక్ సైదా, పట్టణ కార్యదర్శి లు యలగాల శేషగిరిరావు,యలగాల రామారావు,కర్పూరపు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యంతర భృతిని తక్షణమే 30% చెల్లించాలి

### ఏపీ జెఏసి చైర్మన్ “పెండెం” డిమాండ్




సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్
రాష్ట్ర ఏపీ జెఏసి పిలుపు మేరకు సత్తెనపల్లి ఏపీ జెఏసి ఆధ్వర్యంలో శనివారం ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల వారు ర్యాలీ ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఏపీ జెఏసి చైర్మన్ పెండెం మణిరావు మాట్లాడుతూ...12వ పిఆర్సి, మధ్యంతర భృతిని తక్షణమే 30% చెల్లించాలని, పెండింగ్ లో ఉన్న కొత్త డిఏలు వెంటనే చెల్లించా లని, సి పీ ఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలని, జిపిఎస్ ఎపిజిఎల్ఐ లోన్లను వెంటనే మంజూరు చేయాలని, సరెండర్ లీవ్ లను, ఎన్ క్యాష్ మెంట్ చేయాలని, మెడికల్ రీయంబర్స్మెంట్ బకాయిలు చెల్లించాలని, అన్ని నెట్వర్క్ హాస్పిటల్స్ లో ఈ హెచ్ ఎస్ కార్డు ద్వారా వైద్యం అందాలని, టీచర్స్ అప్రెంటిస్ విధానాన్ని రద్దు చేయాలని, కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగలను రెగ్యులర్ చేయాలని, ప్రతి నెల ఒకటో తారీకు నా జీతాలు పెన్షన్లు మంజూరు చేయాలని, పదవి విరమణ పొందిన ఉద్యోగులు ఉపాధ్యా యులకు వెంటనే రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందిం చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ టిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మక్కెన శ్రీనివాస రావు, ఎస్ టి యు సత్తనపల్లి తాలూకా యూనిట్ అధ్యక్షులు రెహమాన్, ఏపీ టిఎఫ్ తాలూకా యూనిట్ అధ్యక్షులు శివారెడ్డి, ఎస్సీ, ఎస్టీ యూని యన్ రాష్ట్ర అధ్యక్షులు చిలక అగస్టీస్ బాబు, ఏ పి ఎన్ జి ఓస్ తాలూకా యూనిట్ సెక్రటరీ సందె పోగు అంబేద్కర్, యు టి ఎఫ్ తాలూకా సెక్రటరీ విష్ణువర్ధన్, యుటిఎఫ్ అధ్యక్షులు ఠాగూర్, ఎస్ ఎం యు అధ్యక్షులు నాగేశ్వరావు, సెక్రటరీ దుర్గారావు, ఏ పి ఎన్ జి ఓస్ తాలూకా యూనిట్ సంయుక్త కార్యదర్శి సందెపోగు శ్రీనివాసరావు, సత్తెనపల్లి మున్సిపల్ మేనేజర్ ఎన్ సాంబశివరావు, డిసి మెంబర్స్ చిలకా ప్రదీప్, మన్నవ కోటేశ్వరరావు, పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## మార్చ్ 9న జరిగే జాతీయ లోక్ అదాలత్ పై సమీక్ష



గురజాల టౌన్, మేజర్ న్యూస్
జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాల మేరకు గురజాల మండలం న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో సీనియర్ సివిల్ జడ్జ్ బిఎల్వి శేషాద్రి అధ్యక్షతన ఎక్సైజ్ శాఖ అధికారులకు, పోలీసు వారికి, న్యాయవాదులకు మార్చి 9న జరగబోయే జాతీయ లోక్ అదాలత్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో న్యాయమూర్తి శేషాద్రి మాట్లాడుతూ పది లీటర్ల పరిధి వరకు లిక్కర్, బీర్లు పట్టుబడ్డ కేసులలో వాటి విలువకు మూడు నుండి ఐదు రెట్ల వరకు చెల్లించి సదరు కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించు కోవలసినదిగా కక్షి దారులకు సూచించారు. అలాగే ఎక్సైజ్ శాఖ అధికారులు, పోలీసు వారు సదర్ కేసులలో ముద్దాయి లకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనుటకు గాను వారికి అవగాహన కలుగజేసి, కేసులను రాజీమార్గం ద్వారా పరిష్కరించాల్సినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ అధికారులు, న్యాయవాదులు కలివేల ప్రభుదాసు,యమ్ శ్రీనివాస రెడ్డి, బి హనుమంతరావు, కె కుమారస్వామి, జె చెన్నకేశవరావు, బి జ్ఞాన సుందరి పాల్గొన్నారు.

## విద్యార్థులకు బహుమతులు అందజేత



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్
రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల యూత్ ఆక్టివిటీస్ సంబంధించి జనవరి 1 నుంచి 7వ తారీఖు వరకు మాచర్ల నియోజకవర్గం స్థాయిలో 5వ తరగతి నుంచి 10వ తరగతి చదివే విద్యార్థులకు జరిగిన ఎస్సే రైటింగ్, చెస్, డాన్స్ పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు శనివారం పట్టణంలోని నరిశెట్టి కళ్యాణ మండపంలో బహుమతులు అందజేశారు. కార్యక్రమానికి ఫాస్ట్ ప్రెసిడెంట్ కాలంగి నాగేశ్వరరావు, డాక్టర్ మురహరి రావు స్పాన్సర్ చేశారు. కార్యక్రమంలో మాచర్ల రోటరీ క్లబ్ ఆఫ్ మాచర్ల అధ్యక్షులు చిన్ని సత్యనారాయణ, సెక్రటరీ పఠాన్ నాగూర్ వలి, ట్రెజరర్ పందిరి నరసింహారావు ప్రోగ్రాం కన్వీనర్ తిర్లిక శ్రీనివాసరావు సభ్యులు గోనుగుంట్ల రామ్మూర్తి, తుమ్మల సత్యప్రసాద్, కర్నాటి వాసు, చందోలు నాగేశ్వరరావు, కోటేశ్వరరావు, కోనేరు శంకర్రావు, మేడం నాగేశ్వరావు, చెరుకూరి నరసింహారావు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కెమిస్ట్రీ డ్రాగ్గిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం



నరసరావుపేట, మేజర్‌న్యూస్
ఈనెల 18న ది కెమిస్ట్రీ డ్రాగ్గిస్ట్ వెల్ఫేర్ అసోసియేషన్ పల్నాడు జిల్లా జనరల్ బాడీ సమావేశం జరగనుందని అసోసియేషన్ పల్నాడు జిల్లా అధ్యక్షులు కె.పి రంగారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశం నరసరావుపేట లోని భువనచంద్ర టౌన్ హాల్లో జరగనుంది. సమావేశానికి ముఖ్యఅతిధులుగా నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సీమాంధ్ర డ్రగ్ డీలర్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ పీవీ రత్నం, సీమాంధ్ర దగ్గు డీలర్స్ అసోసియేషన్ ఫౌండర్ మరియు ప్రెసిడెంట్ డి కృష్ణారెడ్డి పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశానికి అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.

# బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్: దీక్ష గురువు భోజు మహారాజ్



విజయపురిసౌత్, మేజర్‌న్యూస్
బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహరాజ్ అని తెలంగాణ రాష్ట్ర దీక్ష గురువు భోజు మహారాజ్ అన్నారు. శనివారం విజయపురిసౌత్ లోని సేవలాల్ మహరాజ్ ఆలయం లో జరిగిన సేవలాల్ 285 వ జయంతి ముగింపు వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా భోజు మహారాజ్ ఆలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బంజారాల హక్కుల కోసం 18వ శతాబ్దంలో సాగిన పోరాటంలో సంత్ సేవాలాల్ కీలక భూమిక పోషించారని చెప్పారు. మానవాళికి ధర్మమార్గాన్ని అలవాటు చేసేందుకు సంత్ సేవాలాల్ మహారాజ్ విశేష కృషి చేశారని తెలిపారు. సేవలాల్ బోధనలతో బంజారాలు సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోగలిగారని చెప్పారు. అనంతరం ఆలయ ధర్మకర్త కె.పాండు నాయక్ ఆధ్వర్యం లో భోజు మహారాజ్ ను ఘనంగా సత్కరించారు. మధ్యాహ్నం 1000 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మిర్యాల గూడకు చెందిన అపోలో రిచ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆలయ ప్రాంగణంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి, పేదలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఆలయ ప్రాంగణంలో ఎత్తిపోతల ఆశ్రమ బాలికల పాఠశాల విద్యార్థినిలు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మేరాజ్యోత్ హనుమంత్ నాయక్,హైదరాబాద్ సేవాలాల్ మహారాజ్ పీఠాధిపతి లచ్చా సాద,అర్చకులు సభవత్ శ్రీను నాయక్,బాలాజీ నాయక్, మూడవత్ భీమా నాయక్,గుండాల శ్రీనివాసరావు,టిడిపి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కుమార్,బొల్లా వెంకటేశ్వర్లు చౌదరి,పసుపులేటి బ్రహ్మనాయుడు, వైద్యులు విజేందర్,రఘునీ,కృష్ణారెడ్డి,దిలీప్ కుమార్, ఉపాధ్యాయులు దాసరి రాణి,రామ్మోహన్ రావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీలో చేరిన మాజీ టిడిపి కౌన్సిలర్



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్
తెలుగుదేశం పార్టీ మాజీ కౌన్సిలర్ షేక్ రషీద్ పార్టీని వీడి వైసిపి పార్టీలో చేరారు. ప్రభుత్వ విప్, ఎం.ఎల్.ఎ పిన్నెల్లి రామక్రిష్ణారెడ్డి సమక్షంలో రషీద్ వైసిపి లో చేరగా ఆయనకు ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలోనే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వేగంగా జరుగుతున్న తీరుకు ఆకర్షితులు అవుతున్న వారు ఇటీవల పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంపై ఉన్న నమ్మకంతో చేరే వీరికి పార్టీ అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన్న ఏసోబు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి బ్రహ్మారెడ్డి ఆర్థిక సాయం



మాచర్ల, మేజర్‌న్యూస్
గుళ్ళపాడు-కళ్ళకుంట మార్గ మధ్యలో శనివారం ఉదయం ఆటో ప్రమాదం జరిగింది. ఆటో బోల్తా ఘటనలో కంభంపాటి చినదానియేలు మరణించారు. మరోకరికి గాయాలైనాయి. మరణించిన చినదానియేలు మృతదేహాన్ని తెలుగుదేశం పార్టీ మాచర్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డి సందర్శించి సంతాపం ప్రకటించారు. దానియేలు కుటుంబ సభ్యులను పరామర్శించారు. మట్టి ఖర్చుల నిమిత్తం వారికి రూ 20వేలు ఆర్థిక సాయాన్ని అందించారు. దానియేలు కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. బ్రహ్మారెడ్డి వెంట నాయకులు వెంకటేశ్వర్లు, పుల్లయ్య, వీరాంజనేయులు, సైదా, మధు, సుందరయ్య తదితర నాయకులు ఉన్నారు.

## డీఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన నేషనల్ లీగల్ రైట్స్ సభ్యులు



పిడుగురాళ్ల టౌన్, మేజర్‌న్యూస్
సత్తెనపల్లి డిఎస్పి గురునాథ్ బాబుని నేషనల్ ఫండమెంటల్ లీగల్ రైట్స్ అండ్ సిటిజన్ కన్స్యూమర్ ఇంప్లిమెంట్ సొసైటీ వైస్ చైర్మన్ రాంబాబు,సెక్రెటరీ అబ్రహం,సీఎం ఎలక్ట్రానిక్ మీడియా కిషోర్ స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ నాగమల్లేశ్వరరావు,నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా సత్తెనపల్లి డిఎస్పిని కలసి పలు సమస్యల పై చర్చించడం జరిగింది.

## గుడిలో చోరీ



నరసరావుపేట, మేజర్‌న్యూస్
రొంపిచర్ల మండలం సుబ్బయ్యపాలెం గ్రామంలో గల శ్రీ కోదండరామస్వామి ఆలయంలో చోరీ జరిగిన సంఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. శుక్రవారం అర్ధరాత్రి ఈ సంఘటన జరిగి ఉండవచ్చునని గ్రామస్తులు, ఆలయకమిటీ సభ్యులు తెలిపారు. దీనికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. ఆ గ్రామంలో గల శ్రీ కోదండరామస్వామి ఆలయంలో కి వెళ్ళిన భక్తులు, గ్రామస్తులు ఆలయంలో హుండీ కనబడకపోవటంతో చోరీ జరిగిందని గుర్తించారు. గుర్తుతెలియని వ్యక్తులు గుడిలో చోరబడి దొంగతనమునకు పాల్పడినట్లు ఆలయకమిటీ సభ్యులు తెలిపారు. దుండగులు గుడిలో ఉన్న హుండీని తీసుకెళ్ళినారని వారు తెలిపారు. హుండీలో సుమారు 15వేల రూపాయలకు పైగా నగదు అపహరణకు గురైందని వారు తెలిపారు. ఈ సంఘటన గ్రామంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అనంతరం సమాచారము తెలుసుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. ఈ సంఘటనపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేసి నిందితులను పట్టుకుంటామని పోలీసులు తెలిపారు. ఈ మేరకు ఆలయకమిటీ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ కె.పి.రవీంద్ర తెలిపారు.

# చంద్రబాబుది సంక్షేమం జగన్ రెడ్డి శాడిజం: మాజీమంత్రి ప్రత్తిపాటి



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్
ముఖ్యమంత్రులుగా చంద్రబాబుది సంక్షేమం.. జగన్ రెడ్డిది శాడిజం అనే విషయం 5ఏళ్ల లో ప్రతి ఒక్కరికీ అనుభవంలోకి వచ్చిందన్నారు మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు. అందుకే ఎన్నికలు ఎప్పుడెప్పుడు వస్తాయా ఆ సైకో రెడ్డికి ఎగ్జిట్ బటన్ నొక్కి విముక్తి పొందుదామా అని ప్రజలంతా ఎదురుచూస్తున్నారన్నారు. అందుకే ఇప్పుడు జగన్ ఓటమి సంకేతాలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారని, అందుకే కొత్త మార్గాల్లో ప్రజల్ని మోసం చేయడం, బెదిరించడంపై దృష్టిపెట్టినట్లు కనిపిస్తోందని అన్నారు. జగన్ ఓడిపోతే సంక్షేమ పథకాలు ఆగిపోతాయి అన్నది పచ్చి అబద్ధమన్నారు . సంక్షేమ పథకాలు జగన్ రాక ముందు కూడా ఉన్నాయి. జగన్ పోయిన తర్వాత కూడా కొనసాగుతాయి అని స్పష్టం చేశారు. శనివారం కృష్ణమహల్ రోడ్‌లోని టీ9 టీ దుకాణం వద్ద ఆకస్మికంగా ఆగిన ప్రత్తిపాటి స్థానికులతో ఈ మేరకు కీలక వ్యాఖ్యలు చేశారు. రహదారి మీద వెళ్తుండగా తన వాహనం ఆపి మరీ టీ స్టాల్‌కు వెళ్లిన ప్రత్తిపాటి అక్కడే ఉన్న కొందరు స్థానికులతో మాట్లాడారు. వారి సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. చాయ్ పే చర్చా తరహాలో కాసేపు వారితో ముచ్చటించిన ప్రత్తిపాటి వారితో కలిసి టీ కూడా తాగారు. తెదేపా వస్తే అంతా మంచే జరుగుతుందని వారికి ప్రత్తిపాటి భరోసా ఇచ్చారు. మరింత సంక్షేమం దిశగా చంద్రబాబు ఆలోచనలు చేస్తున్నారని, సూపర్ సిక్స్ రూపంలో ఇప్పటికే ప్రజల ముందు పెట్టారని గుర్తు చేశారు.

## వైసిపి నుండి టిడిపిలోకి భారీ చేరికలు



మాచర్ల, మేజర్‌న్యూస్
మాచర్ల పురపాలక సంఘ పరిధిలో శనివారం వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీలోకి భారీగా చేరికలు జరిగాయి. వైసిపి కౌన్సిలర్ షేక్ మదార్ సాహెబ్ సుమారు 60 ముస్లిం మైనార్టీ కుటుంబాలతో పాటు మోసిన్ ఆధ్వర్యంలో మరో 30 కుటుంబాల వారు టిడిపి మాచర్ల నియోజకవర్గం ఇంచార్జ్ జూలకంటి బ్రహ్మారెడ్డి, రాష్ట్ర నాయకులు చిరుమామిళ్ల మధుబాబు, కుర్రి శివారెడ్డిల ఆధ్వర్యంలో పార్టీ కండువా కప్పుకున్నారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రి సమీపంలోని సుమారు 35 కుటుంబాలకు చెందిన ఎస్సీ సామాజిక వర్గానికి చెందినవారు టిడిపి కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ మాచర్ల పట్టణంలో కులమతాలకతీతంగా అందరూ కలిసికట్టుగా ఉంటారని తన తల్లి దుర్గంబ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మైనార్టీ సంక్షేమానికి అధిక స్థాయిలో నిధులు కేటాయించారని షాది ఖానా అభివృద్ధి నిమిత్తం నిధులు కేటాయించారని ముస్లిం మైనార్టీ అయిన చత్తు సాహెబ్ ను చైర్మన్ చేసిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కుతుందని తెలిపారు. ప్రజలను జలగల పట్టిపీడిస్తున్న వైసీపీ నిరంకుశ పాలన నుండి రాష్ట్ర ప్రజలను విముక్తి చేసేందుకు ప్రతి ఒక్కరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేశవరెడ్డి, పఠాన్ బాబుఖాన్, కొమర దుర్గారావు, ఎస్సీ నాయకులు పేరువాళ్ళ పుల్లారావు,మాచర్ల వాసు,బొల్లెద్దుల బాబు,మాచర్ల బాబు,బొల్లెద్దుల ప్రకాష్,ఖమ్మంపాటి బాబు మైనార్టీ నాయకులు, నాగూర్ భాష, నేరేటి వీరస్వామి, వజ్రం నాయక్, మైన,మస్తాన్,ఖాజా, జబ్బార్ సీనియర్ నాయకులు, గోగుల సీతారెడ్డి,పంగులూరు అంజయ్య, పంగులూరు పుల్లయ్య,చప్పిడి రాము పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు .

## బాల్య వివాహాలు నిర్మూలించాలి



నరసరావుపేట, మేజర్‌న్యూస్
పల్నాడు జిల్లా నాదెండ్ల మండలంశిశు సంక్షేమ శాఖ కార్యాలయంలో శనివారం జరిగిన అవగాహన మరియు సమీక్ష సమావేశం లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు ముఖ్య అతిథులుగా బ త్తుల పద్మావతి పాల్గొన్నారు. మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ సీడీపీఓ శాంత కుమారి అధ్యక్షతన బాలల హక్కుల పరిరక్షణలో భాగంగా బాల్య వివాహాల నిషేధ చట్టం 2006 మరియు జి ఓ ఎం ఎస్ 31 పై నాదెండ్ల మండల స్థాయి ప్రజాప్రతి నిధులకు, అధికారులకు మరియు సిబ్బందికి అవగాహన మరియు సమీక్ష సమావే శం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం సాంఘిక దురాచారమని అన్నారు. జడ్పిటిసి మస్తాన్ రావు మరియు పిడిసిసి చైర్మన్ వెంకటరెడ్డి మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణ కొర కు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విద్యావ్యవస్థలో పలుమార్పులు చేసి బాలలం దరూ చదువుకోవాలని అమ్మ ఒడి ,విద్యా దీవెన, విద్యా వసతి దీవెన వంటి పలు రకాల పథకాలు ఏర్పాటు చేసి బాలల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడం జరుగుతుందని తెలిపారు. బాల్య వివాహాలు జరగకుండా ఉండడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సిందే అని అన్నారు.అమ్మాయి వయసు 18 సంవత్సరా లు అబ్బాయి వయసు 21 సంవత్సరాలు దాటిన తర్వాత మాత్రమే పెళ్ళిళ్ళు చేయాలని సూచించారు.

## నెలాఖరులో మాచర్లలో పవన్ కళ్యాణ్ పర్యటన
### - నక్షత్రపు ప్రసాదరావు



మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్
ఈ నెల చివరిలో మాచర్ల పట్టణంలో పవన్ కళ్యాణ్ పర్యటన ఉంటుందని జనసేన మాచర్ల నియోజకవర్గం అధికార ప్రతినిధి నక్షత్ర ప్రసాదరావు తెలిపారు. పర్యటన సందర్భంగా రాష్ట్ర ఎలక్షన్ సెంట్రల్ ఆంధ్రప్రదేశ్ జనసేన పార్టీ కో కన్వీనర్లు పెంట్యాల బాలాజీ , నిస్సంకరరావు శ్రీనివాసరావు మాచర్ల నియోజకవర్గంలో పర్యటించడం జరిగినది. ఈ నెలాఖరులో జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ మాచర్ల పర్యటన నిమిత్తం సెంటిన్స్ స్కూల్ లోని హెలిపాడ్ ను, అంబేద్కర్ సెంటర్ లో బహిరంగ సభ జరుగు ప్రదేశాన్ని సందర్శించి వెళ్లారు. ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి పులి హరి, సమన్వయకర్త రామాంజనేయులు , అధికార ప్రతినిధి నక్షత్రపు ప్రసాద్ రావు , మాచర్ల మండల అధ్యక్షులు గుండెబోయిన సాంబశివరావు , వెల్దుర్తి మండల అధ్యక్షులు గంధం మల్లయ్య , దుర్గి మండల అధ్యక్షులు తోటకూర శ్రీనివాసరావు , కారంపూడి మండల అధ్యక్షుడు కేసానుపల్లి కృష్ణ బాబు , దుర్గి గ్రామ అధ్యక్షుడు రుద్రాల రవి , వీర మహిళ కొప్పుల రమణ , జనసేన పార్టీ నాయకులు మదీనా , లాల్ కృష్ణ , లక్ష్మణ్ తదితరులు వారితో సందర్శించడమైనది.

## కాకతీయ జనసేవా సమితి ఆధ్వర్యంలో... విద్యార్థులకు పరీక్షా సామాగ్రి అందజేత




సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్
కాకతీయ జనసేవా సమితి సత్తెనపల్లి వారు మార్చి నెలలో పదవ తరగతి పరీక్షల సందర్భంగా విద్యార్థులకు అవసరమగు పరీక్షా సామాగ్రిని శనివారం మాదల, ముప్పాళ్ళ, దమ్మాలపాడు, బొల్లవరం ధూళిపాళ్ల, వెన్నాదేవి, రెంటపాళ్ల జిల్లా పరిషత్ పాఠశాలలకు వెళ్లి అందించటం జరిగింది. విద్యార్థులు చక్కగా చదువుకొని మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి మీ కుటుంబానికి, పాఠశాలకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని, భవిష్యత్ లో మీరు ఉన్నత స్థాయికి చేరుకోవాలని, అప్పుడు మీరుకూడా ఇతరులకు మీ సహకారం అందించాలని వారు సూచించారు. సమాజం లో మార్పుకు మీరు కారణం కావాలని, నవసమాజ స్థాపనకు మీరు శ్రీకారం చుట్టాలని, అలాంటి వారు మీలోనే ఉన్నారని, వారు ముందుకు రావాలని గన్నమనేని శ్రీనివాసరావు కోరారు. ఈ కార్యక్రమంలో రావిపాటి నాగయ్య, మన్నవ వెంకట రామయ్య, రావిపాటి రామకోటయ్య, మొక్కపాటి రామచంద్రరావు, పచ్చా సుధీర్, ధనేకుల సాంబశివరావు, గ్రామ పెద్దలు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దత్తతు తీసుకొని అభివృద్ధి చేస్తే.. మట్టిని దోచుకుంటున్నారు: యరపతినేని







- గ్రామంలో మట్టి మాఫియా, భూమాఫియా రాజ్యం వెలుతుంది.
- రాబోయేది టిడిపి జనసేన ప్రభుత్వమే...
- మాడుగుల్లో భవిష్యత్తు గ్యారంటీలో కార్యక్రమంలో యరపతినేని

గురజాల టౌన్, మేజర్‌న్యూస్

ప్రభుత్వహయంలో మాడుగుల గ్రామాన్ని దత్తత తీసుకొని అభివృద్ధి చేస్తే వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత అక్రమ మట్టిని దోచుకొని అరాచక పాలన సాగిస్తున్నారని గుర జాల మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు మండి పడ్డారు. శుక్రవారం గురజాల మండలం మాడుగుల గ్రామంలో బాబు ష్యురిటీ - భవిష్యత్ కి గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగ యరపతినేని హాజర య్యారు.కార్యక్రమంలో యరపతినేని మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో అలివిగాని హామీలు ఇచ్చి వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని , అధికారంలోకి వచ్చినప్పటి నుంచి గురజాల నియోజ కవర్గంలో విధ్వంస పాలన చేస్తున్నారని యరపతినేని ఎద్దేవాచే శారు. ముఖ్యంగా మాడుగుల గ్రామాన్ని మట్టి మాఫియా , రంగుర్రాళ్ళ మాఫియా గ్రామంగా తయారు చేశారని అన్నారు..2014-19 టిడిపి హయంలో గ్రామాన్ని దత్తత తీసుకొని సోషల్ వెల్ఫేర్ స్కూల్, సిమెంట్ రోడ్ల, బుగ్గ డ్యాం నుంచి మంచినీటి సదుపాయం మరెన్నో కోట్ల రూపాయలతో అభివృద్ధి చేశామని తెలియజేశారు. ఈ మాడుగుల గ్రామంలో టిడిపి హయాంలో అభివృద్ధి తప్ప.. వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏ ఒక్క అభివృద్ధి అయినా జరిగిందని ప్రశ్నించారు.. అలాగే మాడుగుల గ్రామ ప్రజలు అభివృద్ధి ఎవరు చేశారో అరాచకాలు ఎవరు చేస్తున్నారో గమనించాలని ఆయన కోరారు.. రాబోయే ఎన్నికలకి టిడిపి జనసేన ప్రతి ఒక్క సంసిద్ధం కావాలని వైసిపి ప్రభుత్వం జరిగే అక్రమాలను ప్రజలకు తీసుకుని పోయే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలియజేశారు..ఈ వైసీపీ ప్రభుత్వానికి వత్తసు పలికే పోలీసు అధికారులు రేప టిడిపి జనసేన ఉమ్మడి ప్రభుత్వంలో భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.. టిడిపి జనసేన ప్రభుత్వాన్ని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు యరపతినేని... ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జమ్మి గుంపుల లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షులు అడపా శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ పులుకూరి కాంతారావు, మాజీ జెడ్పిటిసి గనిపల్లి శ్యామ్, యాగంటి రామారావు, యేచూరి బ్రహ్మయ్య, చవా రామారావు, మాగంటి సుబ్బయ్య, నన్నపనేని లక్ష్మయ్య, బత్తుల సైదారావు, బత్తుల నాగరాజు, జనసేన నియోజకవర్గ సమన్వయ కార్యకర్త కటిక అంకారావు, జిల్లా కార్యదర్శి, శ్రీనివాసరావు, మండల అధ్యక్షుడు ఉప్పుడి నరసింహారావు, భారీ సంఖ్యలో మహిళలు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## మత్తు పదార్దాలను నిర్మూలిద్దాం



పిడుగురాళ్ల టౌన్,మేజర్ న్యూస్

జమాఅతె ఇస్లామీ హింద్ రాష్ట్ర వ్యాప్తంగా మత్తు పదార్ధాలను నిర్మూలిద్దాం- ఉత్తమ సమాజాన్ని నిర్మిద్దాం అనే జాగృతి ఉద్యమాన్ని ఈ నెల 8 వ తేది నుండి 18 వ తేది వరకు నిర్వహిస్తుందని జమాఅతె ఇస్లాం హింద్ పట్టణ అధ్యక్షులు అబ్దుల్ కరీం తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో చెడును నిర్మూలించి మంచిని వ్యాప్తి చేయడమే ఇస్లాం లక్ష్యమని అన్నారు. ఈ సందర్భంగా స్దానిక వాకింగ్ ట్రాక్ లో ఏర్పాటు చేసిన సమావేశానికి పిడుగురాళ్ల అంజుమాన్ కమిటీ అధ్యక్షులు ఎండి ఉస్మాన్ మేస్త్రి హాజరై తెల్ల జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మీడియాతో ఆయన మాట్లాడుతూ దేశానికి వెన్నుముక అయిన యువత మత్తు పదార్థాలకు బానిసగా మారిపోయి తమ విలువైన జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమ కన్వీనర్ జానీ మాట్లాడుతూ మత్తుపదార్ధాల వలన కలిగే చెడు పర్యావసనాలను ప్రజలకు వివరించి మత్తుకు బానిసగా మారిన వారిని కౌన్సిలింగ్ ద్వార వారి మానసిక స్దితిలో మార్పు కొరకు జమాఅతె ఇస్లాం హింద్ కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో బాధ్యులను నిర్వహించిన హాఫీస్ మహబూబ్ రహిమాన్, సయ్యద్ మునీర్, ఎండి లతీఫ్, షేక్ జమాల్, షేక్ నబి, సయ్యద్ మీరా, సయ్యద్ నజీర్, రవి నాయక్ సభ్యులు, కార్యకర్తలు హాజరయ్యారు.

## తిరుమల శ్రీవారిని దర్శించుకున్న మల్లెల



చిలకలూరిపేట, మేజర్‌న్యూస్

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడు సతీస మేతంగా తిరుమల శ్రీ వేంకటే శ్వర స్వామిని దర్శించుకు న్నారు. విఐపి బ్రేక్ దర్శన సమ యంలో శ్రీవారిని దర్శించు కున్న రాజేష్ నాయుడుగారికి తితిదే ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనం అనంతరం ఆల య అధికారులు వారికి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు.

## పల్నాడు కరవు నివారణ ప్రాజెక్టు ఏమైంది జగన్?: ప్రత్తిపాటి



చిలకలూరిపేట, మేజర్ న్యూస్

పల్నాడు ప్రాంతంలో దుర్భిక్ష పరిస్థితుల నుంచి ఉపశమనం కోసం అమలు చేస్తామన్న డ్రాట్ మిటిగేషన్ ప్రాజెక్టు కనీసం గుర్తుందా అని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు. శనివారం పట్టణంలో తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ప్రత్తిపాటి పుల్లారావు, నియోజకవర్గ జనసేన సమన్వయకర్త తోట రాజా రమేష్ తో కలిసి మాట్లాడారు. పల్నాడు ప్రాంత 7 నియోజకవర్గాల పరిధిలో 200 గ్రామాలకు నీటి కష్టాలు తీర్చుతామన్న మాట ఎంత మేరకు నిలబెట్టుకున్నారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. మాచర్ల, గురజాల, సత్తెనపల్లి, నరసరావుపేట, వినుకొండ, చిలకలూరిపేట నియోజకవర్గాల కోసం అని ప్రకటించిన ప్రాజెక్టుపై వివరాలు వెల్లడించాలని ప్రత్తిపాటి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఇరుపార్టీల సమన్వయంతో పాటు స్థానిక సమస్యలపైనా వారందరితో సుదీర్ఘంగా చర్చించారు. ఓటర్ల పరిశీలనపై ఎవరూ నిర్లక్ష్యం చేయొద్దని, జాబితాపైనే ప్రత్యేక దృష్టి పెట్టాలని దిశానిర్దేశం చేశారు. దొంగ ఓట్లతో గెలవాలన్న ఉద్దేశంతో వైకాపా నాయకులు ఉన్నారని, దీనికి అడ్డుకట్ట వేయాలని సూచించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ మాటలు తప్ప చేతలు లేని పనుల వల్లనే... ప్రజలకు సురక్షితమైన గుక్కెడ మంచినీళ్లు ఇవ్వలేని దుస్థితిలో జగన్ ప్రభుత్వం ఉందని ధ్వజమెత్తారు. సాగునీటికి ఎలాగూ లేకపోయినా కనీసం తాగునీటి అవసరాలు కూడా తీర్చకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పల్నాడు ప్రాంతానికి కరవు నివారణ పథకం తరహాలో జగన్ హామీ ఇచ్చి అమలు చేయని వాగ్దానాలపై దృష్టి పెట్టి ప్రజల దృష్టికి తీసుకుని వెళ్లాలని ఆయన సూచించారు. వరికపూడిశెల వంటి ప్రాజెక్టులను ఎలా రాజకీయం చేసి ఈ ప్రాంతానికి వైకాపా ప్రభుత్వం అన్యాయం చేసిందో, ఇక్కడ ప్రజల గొంతులు ఎలా ఎండబెట్టిందో అందరికీ తెలియజేయాలన్నారు. రానున్న తెలుగుదేశం - జనసేన ప్రభుత్వం లో స్థానిక సమస్యలన్నింటికీ తప్పక పరిష్కారం లభిస్తుందని ఆయన హామీఇచ్చారు. త్వరలో ప్రజలకు మంచి రోజులు: తోట రాజా రమేష్ ప్రతి ఓటు కీలకమని, పొరపాటు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తోట రాజా రమేష్ అన్నారు. సీఎం జగన్ చేస్తున్న అవినీతి అక్రమాలను ప్రతి ఇంటికీ వెళ్లి వివరించాలని సూచించారు. త్వరలోనే రాష్ట్రంలో రౌడీ రాజ్యం పోయి ప్రజలకు మంచి రోజులు రానున్నాయని పేర్కొన్నారు. జగన్ నుంచి రాష్ట్రం విముక్తి కావాలన్నదే చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌ల లక్ష్యమన్నారు. రాబోయే ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజలు జనసేన-తెదేపా కూటమికి మద్దతుగా నిలవాలని కోరారు.

## 18,19,20 సచివాయాలు తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



చిలకలూరిపేట, మేజర్ న్యూస్

మున్సిపాలిటీ పరిది లో అడ్డ రోడ్డు దగ్గర ఉన్న రాగన్నపాలెం , సుభాని నగర్ -1 %&% 2 సచివాలయాలను, 18,19,20 సచివాలయాలను జిల్లా కలెక్టర్ లోతేటి శివ శంకర్ శనివారం తనికి చేశారు. సచివాలయాలోని వార్డ్ అడ్మిన్ మరియు విఆర్ఓ లను పేదల ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ పక్రియ జరుగు విధానం పరిశీలించి, సంబందిత సాంకేతిక సమస్యలను గురించి అడిగి తెలుకున్నారు. రిజిస్ట్రేషన్ పక్రియకు సంధించిన సిబ్బంది అందుబాటులో ఉంటున్నారా లేదా అనే విషయాని అడిగి తెలుకున్నారు. అలాగే సచివాలయ పరిధిలో జరిగే సేవల గురించి ప్రతి కార్యదర్శి ని అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల విధులు మరియు ఓటర్ జాబితా లో జరుగుతున్న మార్పులు, చేర్పులు మరియు తొలగింపులు, పోలింగ్ కేంద్రాలలో ఉన్న వసతుల గురించి సంబంధిత బియల్వో లతో చర్చించారు. వీరముష్టి కాలనీలో ఉన్న వోటర్స్ కు బెల్లంకొండ నందు కూడా వోట్లు నమోదు అయినట్టు రాజకీయ పార్టీలు చేసిన పిర్యాదు గురించి అడిగి సదరు సమస్యను సరిచేయాలని ఆదేశించారు.సచివాలయ పరిధి లో ప్లానింగ్ కార్యదర్శుల విధులు మరియు క్షేత్ర స్థాయిలో ఉన్న సమస్యల గురించి కలెక్టర్ అడిగి తెలుకున్నారు.అదే విధంగా మిగిలిన సచివాలయ కార్యదర్శుల విధులు మరియు క్షేత్ర స్థాయిలో ఉన్న సమస్యల గురించి అడిగి తెలుకున్నారు. బంగారుతల్లి, ఆరోగ్య శ్రీ కార్డులు ఆయుష్మాన్ భారత్ మరియు జననాల గురించి ఏ యన్ యం లను అడిగి తెలుకున్నారు. సచివాలయ పరిధిలో జరిగిన బాల్య వివాహముల గురించి మహిళా పోలీస్ లను అడిగి తెలుకున్నారు. సచివాలయ పరిధిలో ఉన్న సచివాలయ కార్యదర్శులకు మరియు వలంటీర్స్ మధ్య సమన్వయము చేసుకొని విధులను సక్రమముగా చేసుకోవాలని ఆయన ఆదేశించారు. సచివాలయమునకు వచ్చిన మహిళలతో రిజిస్ట్రేషన్ పక్రియ గురించి అడిగి తెలుకున్నారు. ఈ సమావేశం లో మున్సిపల్ కమిషనర్ గోవింద రావు, తహశీల్దార్ నరసింహం, యం పి డి వో శ్రీనివాసరావు, టి పి యస్ సునీత తదితరులు పాల్గొన్నారు.